Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 187 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 3 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## భారత్ ఎప్పుడూ శాంతియుత పరిష్కారాన్నే కోరుకుంటుంది : ప్రధాని మోదీ




**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. దౌత్యం, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్నదే ఇండియా నిశ్చితాభిప్రాయమని అన్నారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని పేర్కొన్నారు. భారత్‌లో పర్యటిస్తున్న కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నేతో కలిసి మీడియా సంయుక్త సమావేశంలో ప్రధాని మాట్లాడారు. ఉగ్రవాదం విసురుతున్న సవాళ్లను మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, రాడికలైజేషన్ మనకే కాక ప్రపంచ దేశాలకు సవాళ్లు విసురుతున్నట్టు చెప్పారు. దీనిపై సమష్టిగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి బెదిరింపులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రపంచ శాంతి, సుస్థిరత కోసం దేశాల మధ్య పరస్పర సహకారం అవసరమని అన్నారు. ప్రపంచ వ్యాప్త ఉద్రిక్తతల విషయంలో భారత్ వైఖరి ఎప్పుడూ ఒకటేనని, శాంతి, సుస్థిరత కీలకమని, రెండు ప్రజాస్వామ్య దేశాలు కలిసి పనిచేస్తే శాంతి మరింత పటిష్టమవుతుందని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారతీయులు ఎక్కడున్నా వారితో ఎప్పుడూ సంప్రదింపులు జరుపుతూ వారి భద్రతకు భారత్ కట్టుబడి ఉంటుందని చెప్పారు. అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ గత శనివారంనాడు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని 30 చోట్ల దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంపై ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. ఇజ్రాయెల్, అరబ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్ దాడులతో విరుచుకుపడింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ శాంతియుత పరిష్కారానికి పిలుపునిచ్చారు. కాగా, కెనడా ప్రధాని మార్క్ కార్నీ భారత్ పర్యటనకు విచ్చేయడంతో విద్యుత్, టెక్నాలజీ రంగాల్లో సహకరించుకోవాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. గ్లోబల్ బయో ఫ్యూయల్ కూటమిలో చేరాలని కూడా కెనడా నిర్ణయం తీసుకుంది.

## ప్రజల మనసు గెలవడమే లక్ష్యం.. పబ్లిక్ పర్సెప్షన్‌పై ముఖ్యమంత్రి దిశానిర్దేశం



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు తన పాలనలో 'రియల్-టైమ్ గ్రాస్ సెటిల్మెంట్' 'పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్' ప్రజాభిప్రయాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. సోమవారం ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సేవలపై ప్రజలు సంపూర్ణంగా సంతృప్తి చెందాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అధికారుల తీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకూడదని తేల్చి చెప్పారు. ఈ నెల నుంచి కనీసం 80 శాతం నుంచి 90 శాతం తగ్గకుండా పబ్లిక్ పర్సెప్షన్ ఉండాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడుతూ.. 'పెన్షన్ల పంపిణీలో లోటుపాట్లు తలెత్తుతున్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఆర్టీసీ బస్సు సర్వీసులు బావున్నా.. ఆర్టీసీ బస్ స్టేషన్‌లో సౌకర్యాలు, ఔట్ సోర్సింగ్ సర్వీసులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలి. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలి. రాష్ట్రంలో వరుస ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలి, ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలి. బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై అధికారులు శివకాశీకి వెళ్లి అధ్యయనం చేసిరావాలి. రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలు, సిబ్బంది పనితీరు బాగుంది. అవినీతికి తావులేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాల్లో నిజాయితీ కలిగిన అధికారులకే అవకాశం ఇవ్వాలి. వాట్సప్ మనమిత్ర సేవలు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పిం చాలి, నూటికి నూరు శాతం వాట్సప్ సేవల వినియోగం జరగాలి. అన్ని శాఖల పనితీరు మెరుగు పరుచుకునేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి' అని అన్నారు.

## చంద్రగ్రహణం.. గిరి ప్రదక్షిణ రద్దు



**విజయవాడ, (రాజధాని వార్తలు):** పాల్గుణ పౌర్ణమి రోజు కేతుగ్రస్త పాక్షిక చంద్ర గ్రహణం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గా మల్లేశ్వర స్వామివారి దేవస్థానం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మార్చి 3వ తేదీ మంగళవారం ఉదయం 10.00 గంటలకు దుర్గమ్మ ప్రధాన ఆలయంతోపాటు ఉపాలయాల కవాట బంధనం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే చంద్రగ్రహణం కారణంగా.. పౌర్ణమి వేళ ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ రద్దు చేసినట్లు తెలిపారు. అదే విధంగా శాంతి కళ్యాణం, చండీ హోమం, సాయంత్రం పంచ హారతులతోపాటు పల్లకీ సేవ సహా ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు వివరించారు.

**రేపు అమ్మవారి ఆలయం మూత**

మార్చి 4వ తేదీ అంటే.. బుధవారం తెల్లవారుజామున 3:00 గంటలకు కవాట ఉద్ఘాటన చేస్తామని వివరించారు. అనంతరం సుప్రభాతం, స్నపనాభిషేకం ఆ తర్వాత అర్చన, మహానివేదన, హారతి నిర్వహణ ఉంటుందని చెప్పారు. ఆ రోజు ఉదయం 8.00 గంటల నుంచి సర్వదర్శనం ప్రారంభిస్తామన్నారు. ఇక సుప్రభాతం, వస్త్రం సేవ, ఖడ్గమాలార్చన, నవగ్రహ శాంతి హోమం, గణపతి హోమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 7:30 గంటలకు జరిగే ఆర్జిత సేవలు.. గంట తర్వాత అంటే.. ఉదయం 8:30 గంటల నుంచి ప్రారంభమవుతాయని వివరించారు. చంద్ర గ్రహణం సందర్భంగా చేస్తున్న ప్రత్యేక ఏర్పాట్లకు సహకరించాలని భక్తులకు దేవస్థానం ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు.

## భారత విమానయాన రంగంపై యుద్ధం ఎఫెక్ట్.. భారీ సంఖ్యలో సర్వీసుల రద్దు




**న్యూఢిల్లీ:** అమెరికా – ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌తో యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. యుద్ధం కారణంగా భారత విమానయాన రంగం ఇబ్బందుల్లో పడిపోయింది. భారీ సంఖ్యలో విమాన సర్వీసులు రద్దు అవుతున్నాయి. విమాన సర్వీసుల రద్దు కారణంగా వివిధ దేశాల్లో పెద్ద సంఖ్యలో భారతీయులు చిక్కుకుపోయారు. యుద్ధం నేపథ్యంలో ఢిల్లీ ఐజీఐ 100 సర్వీసులను రద్దు చేసింది. చెన్నై ఎయిర్‌పోర్టు 30 సర్వీసులను, బెంగళూరు ఎయిర్‌పోర్టు 50 విమాన సర్వీసులను రద్దు చేసింది.

**శంషాబాద్ ఎయిర్‌పోర్టు కూడా..**

హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి దోహా, అబుదాబి, జెడ్డా, సౌదీ అరేబియా వెళ్లాల్సిన విమానాలు రద్దయ్యాయి. అలాగే కువైట్, దుబాయ్, మస్కట్, మదీనా వెళ్లే సర్వీసులు కూడా తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి. సుమారు 22 విమానాలు రద్దు కాగా, వివిధ దేశాల నుంచి రావాల్సిన మరో 22 విమానాలు కూడా రద్దయ్యాయి. ఎయిర్ ఇండియాతో పాటు ఇండిగో, ఎమిరేట్స్, ఖతార్ ఎయిర్‌వేస్ వంటి విమానయాన సంస్థలు విమానాలను రద్దు చేశాయి.

# జగన్‌కు హిందు ధర్మంపై విశ్వాసం లేదు

**- తిరుమల లడ్డూలో జరిగిన అపచారంపై హిందూ సమాజం రగిలిపోతోంది - లడ్డూలు రాళ్లలా ఉన్నాయన్నా నాడు పట్టించుకోలేదు - వైసీపీలోని హిందూ నాయకులు స్పందించకపోవం దారుణం - జగన్ రెడ్డి లాంటి వ్యక్తి యజ్ఞం, యాగాల్లో ఎలా కూర్చొంటాడు.? - జగన్‌పై వివిధ సంఘాల సాధువులు ధ్వజం - జగన్ నుంచి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వరకూ అందరూ దుర్మార్గులేనని వ్యాఖ్య - ఏపీ సాధు పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం**











**విజయవాడ, (రాజధాని వార్తలు):** జగన్‌కి హిందు ధర్మంపై విశ్వాసం లేదని పలువురు సాధువులు మండిపడ్డారు. వైసీపీలో జగన్ రెడ్డి నుంచి వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వరకు అందరూ కూడా దుర్మార్గులేనని ధ్వజమెత్తారు. వాళ్లు చేసిన తప్పులను ఒప్పుకో కుండా తప్పుల మీద తప్పులు చేస్తూనే ఉన్నారని వారిలో ఏమాత్రం పశ్చతాపం అనేదే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభు త్వంలో లడ్డూ అపవిత్రంపై ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ ఆధ్వ ర్యంలో విజయవాడలోని స్వర్ణ ప్యాలెస్ హోటల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న స్వామీజీల ప్రసంగించారు. రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాస నంద సరస్వతి మాట్లాడుతూ 'గత ప్రభుత్వంలో అనేక సందర్భాల్లో టీటీడీలో అక్రమాలు బయటపడ్డాయి. 151 సీట్ల నుంచి 11 సీట్ల దిగజారిపోయిన కూడా వారికి ఇంకా బుద్ధి రావడం లేదు. తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని రసాయనాలతో తయారు చేసి మహాపరాధానికి పాల్పడ్డారు. ఇది క్షమించరాని నేరం. దేవుడు తప్పనిసరిగా బాధ్యులను కఠినంగా శిక్షిస్తారనే నమ్మకం ఉంది. కచ్చితంగా ఇదంతా కూడా జగన్ రెడ్డి కనుసన్నల్లోనే జరిగింది. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో చాలా దేవాలయాల మీద దాడులు జరిగాయి. కొడాలి నాని, పేర్ని నానిలాంటి వ్యక్తులు సిమెంట్ విగ్రహాలు విరిగిపోతే ఏమి అయింది.. అంటూ దేవతామూర్తులను కించపరుస్తు మాట్లాడారు' అని అన్నారు.

**హిందూ సమాజం రిగిలిపోతోంది : శైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జరిగిన అపచారంపై యావత్ హిందూ సమాజం రగిలిపోతోందని, ఈ ఘోరానికి ఒడిగట్టిన దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదని అమరావతి శైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ విషయంలో ఆధారాలతో సహా నిజాలు బయటపడినా, తప్పు చేసిన వారు సమర్థించుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాజకీయ పార్టీలు, పదవులతో సంబంధం లేకుండా, గత ప్రభుత్వ హయాంలో ఈ ఘోర అపచారానికి కారణమైన ప్రతి ఒక్కరినీ తక్షణమే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో హిందూ దేవాలయాలు, విగ్రహాలు, రథాలపై వరుస దాడులు జరిగాయని గుర్తు చేశారు. ప్రతి ఘటనలోనూ నిందితులకు 'మతిస్థిమితం లేదు' అనే ముద్ర వేసి కేసులను పక్కదారి పట్టించారని, దీని వెనుక వైసీపీ పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి హస్తం ఉందని తాము బలంగా నమ్ముతు న్నట్లు తెలిపారు. వైసీపీలో ఉన్న హిందూ నాయకులు ఈ అపచారాలపై స్పందించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు.




**అపచారం గత ప్రభుత్వంలోనే జరిగింది : శ్రీశ్రీశ్రీ రమణ జ్యోతి స్వామిజీ**

ప్రపంచ వ్యాప్తంగా కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి ఉన్నారని, రూపాలను బట్టి దేవుని నామం మారుతుందని రమణ జ్యోతి స్వామిజీ అన్నారు. శుక్రవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ ఆధ్వర్యంలో తిరుమల దేవదేవుని లడ్డు కల్తీ విషయంపై నిరసన కార్యక్రమంలో స్వామిజీ పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన...దేవునికి అపచారం జరగడం మొదటిసారి కాదని, రాముడి తల నరికారు, వెండి సింహాలు దొంగతనం చేశారు, శాసనాలు పోవడం వంటి ఘట నలు జరిగాయని గుర్తు చేశారు. ముందు చిన్న చిన్న తప్పులు చేసి పరిశీలన చేసిన తర్వాతే ఈ కల్తీ నెయ్యి వాడారని ఆయన ఆరోపించారు.



**జగన్ మోసాలను గ్రహించిన ఏ హిందువు ఆయనకు ఓటేయరు : పూర్ణయ్య స్వామి**

"వైసీపీ హయంలో అసలు నెయ్యి లేకుండా తిరుపతిలో లడ్డులు తయారు చేశారు. సుమారు 20 కోట్ల లడ్డులు తయారు చేసి.. 100 కోట్ల మందికి పంచిపెట్టారు. వైసీపీ పార్టీ మొదటి నుంచి హిందువుల మనోభావాలు దెబ్బతీయాలని చూస్తుంది. హిందు వులపై పథకం ప్రకారం దాడి చేశారు. క్షమించరాని నేరం చేశారు. ఆ ఏడు కొండల వెంకటేశ్వర స్వామే వాళ్లకు శిక్ష వేస్తారు. వేమన కవి చెప్పినట్లు (మిగతా 2వ పేజీలో)

# ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం నాడు 'భారతదేశ వన్యప్రాణుల రాజధాని'గా మధ్యప్రదేశ్ తన గర్వాన్ని పునరుద్ఘాటించింది

**- 11 జాతీయ ఉద్యానవనాలు, 24 వన్యప్రాణుల అభయారణ్యాలు, 9 పులుల అభయారణ్యాలకు నిలయంగా, వన్యప్రాణుల సంరక్షణలో భారతదేశానికి నాయకత్వం వహించిన రాష్ట్రం - భారతదేశ ప్రధాన వన్యప్రాణుల పర్యాటక గమ్యస్థానంగా మధ్యప్రదేశ్ ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని జరుపుకుంటుంది**









**(రాజధాని వార్తలు):** ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం నాడు, భారత దేశ వన్యప్రాణుల రాజధానిగా మరియు వన్యప్రాణుల సంరక్షణ మరియు పర్యావరణ పర్యాటకానికి ప్రపంచ మార్గదర్శిగా మధ్యప్రదేశ్ తన గుర్తింపును పునరుద్ఘాటించింది. 11 జాతీయ ఉద్యానవనాలు, 24 వన్యప్రాణుల అభయారణ్యాలు మరియు 9 పులుల అభయారణ్యాల అపూర్వమైన నెట్‌వర్క్‌తో, రాష్ట్రం భారతదేశ గొప్ప సహజ వారసత్వాన్ని రక్షించడం మరియు ప్రదర్శించడం కొనసాగిస్తోంది. మధ్యప్రదేశ్ తన విలక్షణమైన వన్యప్రాణుల గుర్తింపును గర్వంగా స్వీకరించింది 'టైగర్ స్టేట్, లియోపార్డ్ స్టేట్, వల్చర్ స్టేట్, ఘరియాల్ స్టేట్ మరియు వోల్ఫ్ స్టేట్' విభిన్న పర్యావరణ వ్యవస్థలలో ఐకానిక్ మరియు అంతరించిపోతున్న జాతులను సంరక్షించడంలో దాని కీలక పాత్రను నొక్కి చెబుతుంది. ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ దార్శనిక నాయకత్వంలో, రాష్ట్రం పరిరక్షణ విజయాలను పర్యాటక అభివృద్ధితో అనుసంధానించింది, తద్వారా మధ్యప్రదేశ్‌ను ప్రకృతి ప్రేమికులకు మరియు పర్యావరణ ప్రయాణికులకు ఒక ప్రధాన గమ్యస్థానంగా నిలిపింది. ఈ విధానాన్ని హైలైట్ చేస్తూ, ముఖ్యమంత్రి డాక్టర్ యాదవ్ ఇటీవల షియోపూర్ జిల్లాలోని కునో నేషనల్ పార్క్‌లో జరిగిన ఒక ముఖ్యమైన వన్యప్రాణుల సంరక్షణ చొరవలో స్వయంగా పాల్గొన్నారు, అక్కడ ఆయన 53 ఘరియల్స్ మరియు 25 అంతరించిపోతున్న మూడు చారల పైకప్పు తాబేళ్లను కునో నదిలోకి విడుదల చేశారు. ఇది నదీ జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించడంలో మరియు అరుదైన జల జాతులను రక్షించడంలో మధ్యప్రదేశ్ నిబద్ధతను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగు. ఈ కార్యక్రమం కునో మరియు ఇతర రక్షిత ప్రకృతి దృశ్యాలలో పర్యాటక ఆకర్షణతో పాటు పరిరక్షణను బలోపేతం చేయడానికి విస్తృత ప్రయత్నాలతో కూడా సరిపోతుంది. రాష్ట్ర వన్యప్రాణుల బోర్డు సమావేశంలో ఒక వ్యూహాత్మక ఆదేశంలో, ముఖ్యమంత్రి అటవీ మరియు పర్యాటక శాఖల మధ్య వన్యప్రాణుల పర్యాటకం మరియు పరిరక్షణ సహకారాన్ని పెంచాలని నొక్కి చెప్పారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ కార్యదర్శి, పర్యాటక శాఖ మరియు మధ్యప్రదేశ్ పర్యాటక బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఇళయరాజా టి. మాట్లాడుతూ ఇలా అన్నారు. "ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం అనేది అన్ని రకాల జీవితాల వేడుక. మధ్యప్రదేశ్ ప్రపంచాన్ని దాని జీవన వారసత్వాన్ని పులులు మరియు చిరుతపులుల నుండి ఘరియల్స్ మరియు రాబందుల వరకు చూడటానికి ఆహ్వానిస్తుంది. బాధ్యతాయుతమైన వన్యప్రాణుల పర్యాటకం సందర్శకులను ప్రకృతితో అనుసంధానించడమే కాకుండా, స్థానిక సమాజాలకు మద్దతు ఇస్తుంది మరియు భవిష్యత్ తరాలకు పరిరక్షణ ప్రయత్నాలను శక్తివంతం చేస్తుంది." మధ్యప్రదేశ్ వన్యప్రాణుల నిల్వలు అసమానమైన పర్యాటక అనుభవాలను అందిస్తాయి. బంధవ్‌గఢ్, కన్హా, పెంచ్, పన్నా మరియు సాత్పురా వంటి ప్రసిద్ధ గమ్యస్థానాలు బెంగాల్ పులులు మరియు చిరుతపులిని వాటి సహజ ఆవాసాలలో చూడటానికి అవకాశాలను అందిస్తాయి, అయితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అభయారణ్యాలు సందర్శకుల అనుభవాలను సుసంపన్నం చేసే విభిన్న వృక్షజాలం మరియు జంతు జాలాన్ని ప్రదర్శిస్తాయి. కేంద్రీకృత విధానాలు మరియు పెట్టుబడుల ద్వారా, రాష్ట్రం వన్యప్రాణుల జనాభాను నిలబెట్టడానికి మరియు దేశీయ మరియు అంతర్జాతీయ పర్యాటకాన్ని ఆకర్షించడానికి మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ మరియు విద్యను కూడా మెరుగుపరుస్తోంది. ప్రధాన ఉద్యానవనాలకు ప్రాప్యతను మెరుగుపరచడం నుండి జీవనోపాధిని అందించే మరియు పర్యావరణ నిర్వహణను పెంచే కమ్యూనిటీ సమగ్ర పర్యాటక నమూనాలను ప్రోత్సహించడం వరకు చొరవలు ఉన్నాయి. ఈ ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా, మధ్యప్రదేశ్ తన అడవి సరిహద్దులను అన్వేషించమని ప్రయాణికులను ఆహ్వానిస్తుంది ఇక్కడ ప్రకృతి వర్ధిల్లుతుంది, జాతులు వికసిస్తాయి మరియు ప్రతి అటవీ మార్గం మరియు నది ఒడ్డున చిరస్మరణీయ వన్యప్రాణుల అనుభవాలు వేచి ఉన్నాయి.

మధ్యప్రదేశ్ – అడవి స్వేచ్ఛగా సంచరించే ప్రదేశం.

# జగన్‌కు హిందు ధర్మంపై విశ్వాసం లేదు

(మొదటి పేజీ తరువాయి)

జగన్ అంతరంగం ఒకలా బాహ్యం మరోలా ప్రవర్తిస్తాడు. హిందువులను వైసీపీ నాయకులు మోసం చేయలేరు. భగవద్గీతలో చెప్పినట్లు వైసీపీ నాయకులు తప్పు అయ్యిందని ఒప్పుకొని హిందువులకు క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

**తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందే : సుభోదయ ఆనంద స్వామి**

'జగన్మోహన్ రెడ్డి ఘోర తప్పిదం చేశాడు. పవిత్ర తిరుపతి లడ్డును కల్తీ చేశారు. కల్తీ నెయ్యి అంశంపై మేము ఎప్పటి నుంచో పోరాడుతున్నాం. గతంలో కేసులు కూడా వేశాం. వైసీపీ చేసిన కుట్ర కూడా బయటపడింది. ఈ అంశంపై ఎంత వరకైనా పోరాడుతాం. తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందే. హిందువుల ఆచారాలను జగన్మోహన్ రెడ్డి అసలు గౌరవించడం లేదు. ఆయన తీరు చూస్తుంటే చాలా బాధేస్తోంది. జగన్ రెడ్డి లాంటి వ్యక్తి యజ్ఞం, యాగాల దగ్గర ఎలా కూర్చొంటాడు.? జగన్ హయంలో అనేక దేవాలయాలపై దాడులు జరిగాయి' అని అన్నారు.

**దైవానికి హాని చేసిన వారు లోకానికి హానికరం : మాతాజీ**

కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామిని మోసం చేసిన వారు సమాజంలోని ప్రజలను ఏమాత్రం లెక్క కాదని, శివరామ దీక్షితులవారి పీఠం మాతాజీ స్పష్టం చేశారు. దైవానికి హాని చేసిన వారు లోకానికి కూడా హానికరమని అన్నారు. "వాళ్లు పాపం చేయడానికే అధికారంలోకి వచ్చారు. అలాంటి వాళ్లు ధర్మం గురించి ఆలోచిస్తారని మేము అనుకోవడం లేదు" అని ఆమె వ్యాఖ్యానించారు. భారతదేశంలో అందరూ హిందువులేనని, హిందువులపై హిందువులే పోరాటం చేసుకుంటున్నారని, కాబట్టి అందరూ సనాతన ధర్మం కోసం దేశంలో ఉన్న భారతీయు లందరూ ఏకంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.

**హిందూ దేవుళ్లపై అపవాదులు వేస్తున్నారు : విశ్వశక్తి పీఠం శీమంతుల పార్వతీ మాతాజీ**

'కోట్లాది మంది భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ జరగడం క్షమించరాని నేరం. తప్పు చేసిన వారు పశ్చాత్తాపం పడకపోవడం వారి అహంకారానికి నిదర్శనం.

హిందూ దేవుళ్లపై లేనిపోని అపవాదులు వేస్తూ, ప్రజలను ప్రలోభపెట్టి మత మార్పిడులకు పాల్పడుతున్నారు. ఆ తర్వాత వారి సంపాదనలో 10 శాతం 'దశమ భాగం' పేరుతో వసూలు చేస్తూ వ్యాపారం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా పిఠాపురం వంటి పుణ్యక్షేత్రాల్లో విగ్రహాల ధ్వంసం, రథాల దహనం వంటి ఘటనలు జరిగినప్పుడు హిందూ సమాజం మౌనంగా ఉండటం సరికాదు. హిందూ దేవుళ్లను నమ్మని వారు, ప్రసాదాన్ని గౌరవించని వారు కేవలం ఓట్ల కోసం హిందువులను వాడుకుంటున్నారని, అటువంటి వారికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది అని హెచ్చరించారు.

**జగన్ క్షమాపణలు చెప్పాలి : స్వామి శ్రీనివాస్ నంద సరస్వతి**

'గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో హిందూ దేవాలయాల మీద జరిగిన దాడులు, అపచారాలు చూస్తుంటే.. పూర్వం గజనీ మహమ్మద్, ఘోరీ మహమ్మద్ వంటి వారు చేసిన ఆలయాల విధ్వంసం గుర్తుకు వచ్చింది. ఒక మద్యం సీసాపై ఉన్న చిత్రం విషయంలో క్రైస్తవ సమాజానికి క్షమాపణలు చెప్పిన జగన్ మోహన్ రెడ్డి, కోట్ల మంది హిందువుల ఆరాధ్య దైవం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ జరిగిందని సిట్ రిపోర్టులు చెబుతున్నా ఎందుకు క్షమాపణ చెప్పడం లేదు? హిందువుల మనోభావాలు మీకు ముఖ్యం కాదా? కడపలో దేవాలయ ప్రతిష్ట సమయంలో తీర్థాన్ని పక్కన పోయడం, అక్షింతలను పక్కన పడేయడం వంటి చర్యలు హిందూ సంప్రదాయాలను అవమానించడమే' అని స్వామి శ్రీనివాస్ నంద సరస్వతి అన్నారు.

**గత ప్రభుత్వంలో రాళ్లలా లడ్డూలు : మాతా ఓం శ్రీ**

'తిరుమల లడ్డూ కల్తీ విషయంలో ఎవరి ప్రమేయం ఉంది అనే దానికంటే, ఆ పవిత్రతను కాపాడటంలో గత పాలకులు విఫల మయ్యారన్నదే నిజం. జగన్మోహన్ రెడ్డి క్రైస్తవ మతాన్ని అడ్డం పెట్టుకుని హిందూ ధర్మాన్ని తొక్కేయాలనుకోవడం అజ్ఞానమే అవుతుంది. ఎందుకంటే సనాతన ధర్మం అనేది ఒక వ్యక్తి వల్లో, ఒక వంశం వల్లో అంతమయ్యేది కాదు. పూర్వీకుల నుంచి వస్తున్న మూలాలను చూసినా, అది ఎందరో మహానుభావుల త్యాగాలతో నిలబడింది. దీనికి హాని చేయాలని చూస్తే, ఆ ఫలితాన్ని కాలమే నిర్ణయిస్తుంది. నేటి ప్రజా ప్రతినిధులకు పదవుల మీద ఉన్న మోజు, దైవం ముందు మోకరిల్లడం మీద లేదు. గత ప్రభుత్వ హయాంలో లడ్డూల నాణ్యత దారుణంగా పడిపోయిందని, అవి రాళ్లలా ఉన్నాయని భక్తులు ఆవేదన చెందుతున్నారు. నిజం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తున్నా, అబద్ధాలతో నెట్టుకొద్దామని చూడటం సరికాదు' మాతా ఓం శ్రీ అన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఛలో విజయవాడ

**- మార్చి 4న భారీ ర్యాలీ విజయంతం చేయాలి**



**తెనాలి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికై మార్చి 4న విజయవాడలో "చలో విజయవాడ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) గుంటూరు జిల్లా, తెనాలి నియోజకవర్గ కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా తెనాలిలోని ఎన్జీఓ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన జర్నలిస్టుల సమావేశంలో చలో విజయవాడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.సాయికుమార్, తెనాలి నియోజకవర్గ అధ్యక్షుడు అంబటి శ్యామ్ సాగర్‌లు మాట్లాడుతూ జర్నలిస్టులకు సంబంధించిన సుమారు 11 ప్రధాన డిమాండ్ల సాధన కోసం చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ జర్నలిస్టుల ఇంటి కల నెరవేరలేదని, ఇళ్ల స్థలాలు, కేటాయింపులో నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ప్రమాద భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ఇతర రాష్ట్రాల్లో అమలులో ఉన్న విధంగా పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మీడియా హక్కుల పరిరక్షణకు ప్రత్యేక మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ సంస్థల ద్వారా జర్నలిస్టులకు ఉచిత విద్య, వైద్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమాజం కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి కుటుంబాల భద్రత, సంక్షేమం కోసం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే దశల వారీగా ముఖ్యమంత్రి సహా పలువురు ప్రముఖులకు వినతిపత్రాలు అందజేశామని, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న ఈ తరుణంలో మరోసారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మార్చి 4న ఉదయం విజయవాడలో శాంతియుత ర్యాలీ నిర్వహించి, అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరగనున్న సభకు రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మరియు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను ఆహ్వానించినట్లు తెలిపారు. మంత్రులు సమక్షంలో జర్నలిస్టుల సమస్యలను వివరించి పరిష్కారం కోరనున్నట్లు పేర్కొన్నారు. తెనాలి నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు అందరూ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటాలని కమిటీ పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర సభ్యులు కనపర్తి రత్నాకర్, కార్యదర్శి అచ్యుత సాంబశివరావు, ఎపిబిజెఎ అద్యక్షులు బి సువర్ణబాబు, శేషం ప్రదీప్, సభ్యులు చల్లా రవి, వేముల రాజేష్, జి తిరపతరావు, ఎన్ జె శామ్యూల్, తెనాలి సభ్యులు గురిందపల్లి ప్రభాకరరావు, మాలేపాటి తిరుమలేశ్వరరావు, విష్ణుమొలకల లక్ష్మణరావు, శ్రీరాం సుభాష్, అత్తోట సంజయ్, మోతుకూరు నాగ మల్లేశ్వరరావు, జవంగుల వెంకట సిద్ధార్థ, కోడూరు నాగరాజు, ప్రశాంత రాజు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొస్తాం : మంత్రి కొండపల్లి




**అమరావతి, (రాజధాని వార్తలు):** ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొస్తామని చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి, ఏపీఎన్నార్టీఎస్ అధ్యక్షుడు కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. అందుకోసం చర్యలు ఇప్పటికే చేపట్టామన్నారు. సోమవారం అమరావతిలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారికి ఏపీఎన్నార్టీఎస్ కోఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అలాగే తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లు వినియోగించుకోవాలంటూ గల్ఫ్‌లో చిక్కుకున్న వారికి ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి సూచించారు. తమ సమస్యలు.. ఏపీఎన్నార్టీఎస్ హెల్ప్‌లైన్ నెంబర్ 0863– 2340678కు చెప్పొచ్చని తెలిపారు. ఈ నెంబర్ వారంలో ఏడు రోజులు.. 24 గంటలు సైతం పని చేస్తుందని పేర్కొన్నారు. అలాగే వాట్సాప్ నంబర్ +91 85000 27678 సమస్యలు చెప్పొచ్చంటూ గల్ఫ్‌లో చిక్కుకున్న వారికి వివరించారు. ఇక ఈ–మెయిల్: hepline@apnrts.com ను సంప్రదించవచ్చు అని వారికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# సమర్థ పాలనకు అన్ని శాఖల్లోనూ ఏఐ వినియోగం

**- డ్రోన్, సీసీ టీవీ, శాటిలైట్ డేటా సమీకృతం చేసే మెకానిజం**

**- వేసవి దృష్ట్యా ఆర్టీసీ బస్టేషన్లలో తాగునీటిపై శ్రద్ధ పెట్టండి**

**- ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు**

**అమరావతి, (రాజధాని వార్తలు):** అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగించుకోవడం ద్వారా పాలనలో సమర్థత మరింత పెంచుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై క్యాంపు కార్యాలయంలో అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి...వివిధ అంశాలపై చర్చించారు. డ్రోన్, సీసీ టీవీ కెమేరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసి... వినియోగించుకునేలా ఒక మెకానిజం తీసుకురావాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు, పనితీరు మెరుగు పరుచుకునేందుకు అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్ స్టేషన్లలో తాగునీటికి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా జరిగేలా పరిస్థితులు ఉండాలన్నారు. అటు పెన్షన్ల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అట్టడుగు స్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే, ప్రభుత్వం దగ్గరున్న సమాచారం కాకుండా, అదనపు సమాచారం కోసం మాత్రమే ఇకపై సర్వేలు జరపాలి తప్ప, పదేపదే ఒకే రకమైన సమాచారం కోసం ప్రజలను, ప్రభుత్వ సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాట్సప్ సేవల సంఖ్యను 953కి పెంచినట్టు తెలిపారు. అయితే వీటన్నింటినీ సులభంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం చెప్పారు.

# సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఆత్మీయ ఘన వీడ్కోలు పలికిన జిల్లా అడిషనల్ యస్.పి. సౌజన్య










**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మినీ కాన్ఫరెన్స్ హాల్ వద్ద పదవీ విరమణ చేస్తున్న ASI-1790 షేక్ అబ్దుల్ రహీమన్‌ని మరియు AR HC 653 కె.మల్లయ్య ARHC ఎస్.పాండు రంగా రెడ్డిని సతీసమేతంగా సత్కరించి, వారి కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల నడుమ పోలీస్ అధికారులతో కలిసి పూలమాలలు వేసి, దుశాలువాలతో సత్కరించి, పోలీస్ శాఖలో వారు చేసిన సేవలను గురించి మరొకసారి నెమరు వేసుకుంటూ ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఎటువంటి అవసరమైన సంప్రదించండి ఏ సమయంలో అయినా అందుబాటులో ఉండి తోడ్పాటును అందిస్తాం. మీరు ఇంత నిబద్ధతగా విధులు నిర్వర్తించారు అంటే దాని వెనక మీ కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని, వారి తోడ్పాటు వల్లనే మీరు ఇంత విజయవంతంగా మీ సర్వీసును పూర్తి చేశారని తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖల కంటే పోలీస్ శాఖలో పదవీవిరమణ అనేది ప్రత్యేకం. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం. ఎంతో నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. పదవీ విరమణ పొందాక ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, వ్యాయామ క్రియలు, పుస్తక పఠనం వంటి ఆసక్తి గల అలవాట్లను అలవరుచుకోవాలని సూచన. ASI-1790 షేక్ అబ్దుల్ రహీమన్, జిల్లాలోని పలు స్టేషన్‌లలో విధులు నిర్వహించారు. సుమారు 32 సంవత్సరాలు సేవలను అందించారు. ARHC 653 కె.మల్లయ్య DAR ఒంగోలు నందు చేరి ప్రస్తుతం DAR నెల్లూరు నందు విధులు నిర్వహిస్తున్నారు. సుమారు 36 సంవత్సరాలు సేవలను అందించారు. ARHC ఎస్.పాండురంగా రెడ్డి DAR ఒంగోలు నందు చేరి ప్రస్తుతం DAR నెల్లూరు నందు విధులు నిర్వహిస్తున్నారు. సుమారు 43 సంవత్సరాలు సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్యతో పాటు, రూరల్ ఇన్‌ఛార్జ్ ఘట్టమనేని శ్రీనివాసరావు AR DSP చంద్ర మోహన్, ఎస్‌బి-2 సిఐ శ్రీనివాస రెడ్డి, ఆర్ఐ (అడ్మిన్) హరిబాబు, వెల్ఫేర్ RI ఆర్ఐ రాజారావు, ఇతర సిఐలు, ఎస్ఐలు, అసోసియేషన్ ప్రెసిడెంట్ మద్దిపాటి ప్రసాద్, పదవీ విరమణ చేస్తున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్మెంట్‌లో 2001లో కొన్న 60 సెంట్ల నా సొంత స్థలం కూడా పోయింది

### - ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమాలు జరిగాయని నాపై కేసులు పెట్టారు - అమరావతిలో భవనాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి

### - గత ప్రభుత్వంలో పనులు నిలిచిపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి - అమరావతి పర్యటన తర్వాత మీడియాతో మంత్రి నారాయణ









**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో తన సొంత స్థలం కూడా కోల్పోయానని మంత్రి నారాయణ చెప్పారు. 2001లో రాష్ట్రం విడిపోకముందే విజయవాడ సమీపంలోని ఈడుపుగల్లులో తాను కొనుగోలు చేసిన 60 సెంట్ల స్థలం ఇన్నర్ రింగ్ రోడ్డుకు అలైన్‌మెంట్‌లో ఉందన్నారు. అయితే వైసీపీ నాయకులు నిరాధార ఆరోపణలతో అలైన్‌మెంట్‌లో అక్రమాలు జరిగాయంటూ తనపై కేసులు పెట్టారని అన్నారు. ఇటీవల భవనం నిర్మాణం కోసం సీఆర్డీఏకు దరఖాస్తు చేసినప్పుడు తన స్థలం విషయం బయటపడిందన్నారు. ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి హైకోర్టులో కేసు ఉన్నందున ఎక్కువగా స్పందించనని అన్నారు. అమరావతి పర్యటనలో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ స్పందించారు. సోమవారం ఉదయం అమరావతిలోని నేలపాడులో నిర్మాణంలో ఉన్న భవనాలను అధికారులతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. గెజిటెడ్ అధికారుల కోసం నిర్మిస్తున్న టైప్-1, టైప్-2తో పాటు గ్రూప్-డి ఉద్యోగుల కోసం నిర్మిస్తున్న క్వార్టర్లను పరిశీలించి పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పర్యటన ముగిసిన తర్వాత మంత్రి మీడియాతో మాట్లాడారు. రాజధానిలో ఉద్యోగులు,అధికారుల కోసం మొత్తం 4026 ఇళ్లను నిర్మిస్తున్నాం. ఈ ఇళ్ల నిర్మాణాలు చాలా వేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం భవనాల లోపల అంతర్గత పనులు, మౌలిక వసతుల పనులు జరుగుతున్నాయి...ఎలక్ట్రికల్, పంబ్లింగ్ పనులు చివరి దశకు చేరుకున్నాయి...గత ప్రభుత్వం మూడు ముక్కలాటలో రాజధానిని పక్కన పెట్టేసి రైతులను అనేక ఇబ్బందులకు గురి చేసింది...ఇక్కడ పనులు చేసిన కాంట్రాక్టర్లు తీసుకొచ్చిన మెటీరియల్ తీసుకెళ్లనివ్వకుండా వారి టెండర్లు కూడా రద్దు చేయకుండా ఇబ్బందులు పెట్టింది...మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎలాంటి న్యాయ సమస్యలు రాకుండా అధికారుల కమిటీ వేసి టెండర్లు పిలిచాం...టెండర్లు పూర్తయ్యాక నవంబర్ వరకూ వర్షాలు ఎక్కువగా ఉండటంతో పనులు వేగంగా జరగలేదు...గత మూడు నెలలుగా పనులు వేగంగా జరుగుతున్నాయి.ఈ పనులన్నీ టెండర్ల కాలపరిమితి ప్రకారం పూర్తిచేస్తాం.ప్రభుత్వ భవనాలతో పాటు ప్రయివేట్ సంస్థల నిర్మాణాలు కూడా వేగంగా జరుగుతున్నాయి.వచ్చే వర్షాకాలం నాటికి అండర్ గ్రౌండ్ పనులు పూర్తి చేస్తాం.మూడేళ్లలో ఖచ్చితంగా రాజధాని నిర్మాణం పూర్తి చేస్తాం.

# స్పెషల్ స్టోరీ — కలెక్టర్ బాబు చొరవతో నా ఇల్లు నాకు వచ్చిందయ్యా...!

### - నా అర్జీకి న్యాయం జరిగింది - కృతజ్ఞతతో కలెక్టరేట్‌కు వచ్చిన వృద్ధురాలు



**తన ఇంటి సమస్య పరిష్కారం కావడంతో సోమవారం కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓకు మిఠాయిలు అందజేసి, కృతజ్ఞతలు తెలిపిన వృద్ధురాలు రమా జ్యోతి**

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజల అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగుతుందనే భావన ఉన్న నేపథ్యంలో, ఒక వృద్ధురాలి కృతజ్ఞతాభావం జిల్లా యంత్రాంగంపై ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచింది. "అర్జీ ఇచ్చామా... పని అయిపోయిందా... వెళ్ళిపోయామా" అన్న భావనకు భిన్నంగా, తన సమస్యను పరిష్కరించిన అధికారులకు ధన్యవాదాలు చెప్పేందుకు ప్రత్యేకంగా కలెక్టరేట్‌కు రావడం విశేషంగా నిలిచింది. హిమాన్షు శుక్ల నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నిర్వహించిన తొలి గ్రీవెన్స్ డే (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో అందిన మొట్టమొదటి అర్జీ ఇదే కావడం విశేషం. వృద్ధురాలు తన సమస్యను వినిపించగానే, కలెక్టర్ మానవీయ దృక్పథంతో స్పందించి, వెంటనే పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. "ప్రజల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం" అనే సందేశాన్ని ఆయన ఈ సందర్భంగా చాటి చెప్పారు.

**యుద్ధ ప్రాతిపదికన చర్యలు - శాశ్వత పరిష్కారం**

కలెక్టర్ ఆదేశాలతో అధికారులు ఆలస్యం చేయకుండా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టారు. సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యను పరిశీలించి, శాశ్వత పరిష్కారం చూపించారు. చిరకాలంగా ఎదురు చూస్తున్న సమస్య ఒక్క అర్జీతో పరిష్కారమవడంతో వృద్ధురాలి ఆనందానికి అవధులు లేకపోయాయి.

**శరీరం సహకరించకపోయినా... కృతజ్ఞత చెప్పాలనే తపన**

వయస్సు పైబడి, ఆరోగ్యం సహకరించకపోయినా... తన సమస్యను పట్టించుకుని తన కుమారుని నుంచి తన ఇంటిని తనకు ఇప్పించిన కలెక్టర్‌కు స్వయంగా కృతజ్ఞతలు చెప్పాలని ఆమె నిర్ణయించుకున్నారు. కుటుంబ సభ్యుల సహకారంతో అతి కష్టం మీద కలెక్టరేట్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో జిల్లా అభివృద్ధిపై సీఎంతో సమావేశం వున్నందున కలెక్టర్ విజయవాడకు వెళ్లి వున్నందున అందుబాటులో వున్న జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్ కుమార్‌ను ఆమె కలిశారు. వారికి మిఠాయిలు అందజేసి, మనస్ఫూర్తిగా దీవించారు. ఈ సంఘటన అక్కడి సిబ్బందిని కూడా భావోద్వేగానికి గురి చేసింది. ఒక సామాన్య వృద్ధురాలి కృతజ్ఞత, జిల్లా యంత్రాంగం పట్ల ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రజల అర్జీలపై తక్షణ స్పందన, మానవీయ దృక్పథం ఉంటే పరిపాలన ఎలా ఉండాలో ఈ సంఘటన చూపించింది. ప్రజల సమస్యల పట్ల చొరవతో ముందుకెళ్తున్న జిల్లా యంత్రాంగానికి ఇది ఒక ప్రేరణాత్మక ఘట్టంగా నిలిచింది.

**సమస్య నేపథ్యం ఇది...**

గత సంవత్సరం సెప్టెంబర్ 22వ తేదీన కావలికి చెందిన రమా జ్యోతి అనే వృద్ధురాలు నడవలేని స్థితిలో నెల్లూరు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి కింద కూర్చొని ఉండగా అటుగా వెళుతున్న కలెక్టర్ గమనించి నేరుగా ఆమె వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహించిన మొదటి పి జి ఆర్ ఎస్‌లో మొట్టమొదటి అర్జీని ఆమె వద్ద నుండి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల స్వీకరించారు. ఆమె పెద్ద కొడుకు తనను మభ్యపెట్టి తాను నివసిస్తున్న ఇంటిని తన పేరు మీద రాయించుకుని తనను ఇంటి నుంచి వెళ్ళగొట్టాడని, నిలువ నీడ లేకుండా చేశాడని వాపోయింది. తక్షణమే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులు పిలిచి ఆమెకు వెంటనే న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి ఆమె ఇంటిని ఆమెకు గౌరవంగా జిల్లా కలెక్టర్ అప్పగించారు.

# రూ.5,456.26 కోట్లతో టీటీడీ 2026-27 బడ్జెట్ ఆమోదం

### - "శ్రీవారి ముడుపు పత్రం పథకం" ప్రారంభం - విద్య, భద్రత, భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం - రూ.120 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో వంటశాల - టీటీడీపై అసత్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు - బోర్డు సమావేశంలో పాల్గొన్న ప్రశాంతమ్మ






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** టీటీడీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.5,456.26 కోట్ల బడ్జెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపిందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ బడ్జెట్‌కు ఆమోదం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఈవో ఎం.రవిచంద్రతో కలసి శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తిరుమలలో జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలో కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. భక్తుల సౌకర్యాల అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల విస్తరణ కోసం రూ. 5,456 కోట్ల వార్షిక బడ్జెట్‌కు ఆమోదం లభించింది. దర్శన క్యూలైన్లలో సౌకర్యాలు, భద్రతను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. అలాగే తిరుపతిలో "గోవింద అక్షరమాల" కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సమావేశం అనంతరం ఉగాది డైరీ, ఒంటిమిట్ట బ్రహ్మోత్సవ గోడపత్రికను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో టీటీడీ బోర్డు సబ్ కమిటీ సిఫార్సుల మేరకు టీటీడీ చరిత్రలో తొలిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానం విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో మెరుగైన విద్యను అందించేందుకు గాను రూ.118.89 కోట్లు కేటాయించారు. భక్తుల విజ్ఞప్తి మేరకు శ్రీవారికి ముడుపులు అందించే దాతల సౌకర్యార్థం "శ్రీవారి ముడుపు పత్రం పథకం" ను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇంకా పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, సివిఎస్వో మురళికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్ ఎస్పీ (ఎన్ సి)గా కులశేఖర్ బాధ్యతల స్వీకరణ

**తిరుపతి, (రాజధాని వార్తలు):** ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) ఎస్పీ (ఎన్ సి) గా జె. కులశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇది వరకే ఎఎస్పీగా టాస్క్‌ఫోర్స్‌కు అటాచ్మెంట్‌లో విధులు నిర్వహిస్తుండగా, ఖాళీగా ఉన్న ఎస్పీ ఎన్‌సిని భర్తీ చేయడంలో నియామక ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసింది. ఈ మేరకు ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాస్ ఐపీఎస్ ఆయనను అభినందించారు. ఇంకా డీఎస్పీలు వీ శ్రీనివాసరెడ్డి, ఎండీ షరీఫ్. ఆర్ఐ సాయి గిరిధర్, సీఐ ఖాదర్ భాషా, ఎస్ఐ రఫీ తదితరులు అభినందనలు తెలిపారు. తరువాత ఆయన టాస్క్ ఫోర్స్ హెడ్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడుని మర్యాద పూర్వకంగా కలిశారు.

# సంపాదకీయం

## అమెరికాతో అనుక్షణ అనిశ్చితి!

సమస్త దేశాలపై తాను విధించిన సుంకాలను కొట్టివేస్తూ అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అహాన్ని దెబ్బతీసింది. ప్రపంచం హర్షిస్తున్న ఆ తీర్పు పట్ల ట్రంప్ మహాశయుడు మూర్ఛ రోగిలా ప్రతిస్పందించారు! అంతర్జాతీయ అత్యవసర పరిస్థితి ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ) కింద ఏప్రిల్ 2, 2025న అమెరికా అధ్యక్షుడు సమస్త దేశాలపై 'ప్రతీకార' సుంకాలు విధించిన విషయం విదితమే. సుప్రీంకోర్టు తీర్పును ట్రంప్ తీవ్రంగా విమర్శించారు. సుంకాలను వ్యతిరేకించిన సర్వోన్నత న్యాయమూర్తులను ఆయన నానా దుర్భాషలాడారు (గౌరవనీయ న్యాయమూర్తులను విమర్శించడంలో ట్రంప్ ఉపయోగించిన పరుష పదజాలం మన దేశంలో అయితే కోర్టు ధిక్కారం కిందకు వచ్చి ఉండేది). అమెరికా సర్వోన్నత న్యాయమూర్తులు తమ రాజ్యాంగ స్ఫూర్తికి దృఢంగా కట్టుబడి ఉన్నారు. ఇందుకు వారు అభినందనీయులు. గౌరవనీయ న్యాయమూర్తులను దూషించడంతోనే ట్రంప్ ఆగిపోలేదు. ఆ తీర్పు వెలువడిన తరువాత ఇతరేతర చట్టాలను ఉపయోగించుకుని అవే సుంకాలను సమస్త దేశాలపై ట్రంప్ మళ్లీ విధించారు. అవి: వాణిజ్య చట్టం, 1974లోని సెక్షన్ 122; వాణిజ్య విస్తరణ చట్టం, 1962లోని సెక్షన్ 232; వాణిజ్య చట్టం, 1974లోని సెక్షన్ 301 (ఈ చట్ట నిబంధన కింద పలు దేశాల ఎగుమతులపై దర్యాప్తునకు ఆదేశిస్తానని ట్రంప్ హెచ్చరించారు); స్మూట్ హాలే టారిఫ్ చట్టం, 1930లోని సెక్షన్ 338. సరే, అమెరికా సుప్రీంకోర్టు తీర్పు అనంతరం భారత్ పరిస్థితి ఏమిటి? అమెరికాకు మన ఎగుమతులు దాదాపు అన్నిటిపైన 15శాతం సుంకం వసూలు చేస్తారు (ఫిబ్రవరి 2, 2026న ప్రకటించిన సుంకం రేటు 18 శాతం). వాణిజ్య విస్తరణ చట్టంలోని సెక్షన్ కింద ఉక్కు, అల్యూమినియం, సెమీ కండక్టర్లు, కొన్ని ఆటో విడిభాగాలపై 50శాతం సుంకం అమల్లో ఉంది. ఈ సుంకాలన్నీ హెచ్చు స్థాయిలో ఉన్నాయి. ఇవన్నీ మన ఎగుమతులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి, సందేహం లేదు. సుప్రీంకోర్టు తీర్పు అనంతర పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్టు భారత ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఉభయ దేశాలపై ఆ తీర్పు తక్షణ ప్రభావమేమిటో ఒక పరిణామం చెప్పకనే చెప్పింది: అమెరికా?భారత్ మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి తుదిరూపునిచ్చి సంతకాలు చేసేందుకు అవసరమైన చర్చలను వాయిదా వేయాలని ఇరుపక్షాలూ అంగీకరించాయి. అయితే ఆ చర్చలు ఎప్పుడు జరిగేది ఏ దేశమూ నిర్దిష్ట తేదీని పేర్కొననే లేదు! ఇదిలావుండగా సుంకాల పరిణామాలపై అమెరికా కాంగ్రెస్ నుంచి పలు వాదనలు వినవస్తున్నాయి. సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఐఈఈపీఏ సుంకాలను కొట్టివేసేంత వరకు, కార్యనిర్వాహక వర్గం, అంటే అధ్యక్షుడు ట్రంప్ పాలనా యంత్రాంగం పన్ను విధింపు అధికారాలను స్వాయత్తం చేసుకోవడంపై అమెరికా కాంగ్రెస్ నిస్సహాయంగా ఉండిపోయింది. తీర్పు వెలువడిన తరువాత కూడా ఏమీ చేయలేని పరిస్థితిలోనే కాంగ్రెస్ ఉన్నది. సుంకాల విధింపునకు తనకు అధికారాలు ఇవ్వాలని కాంగ్రెస్‌ను ట్రంప్ అభ్యర్థించే అవకాశం లేదు. సుంకాల విధింపు విషయంలో కాంగ్రెస్ ఇప్పటికే తనకు అధికారాల నిచ్చిందని ఆయన విశ్వసిస్తున్నారు. ట్రంప్ సుంకాల భారాన్ని తప్పించుకునేందుకు ఇటీవలే అమెరికా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్న దేశాలు కూడా నిస్సహాయంగా ఉన్నాయి. ఫిబ్రవరి 2న ఒక సంయుక్త ప్రకటనపై సంతకం చేసిన భారత్ సంగతి మరి చెప్పనవసరం లేదు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న ఏ దేశ ప్రతినిధి కూడా తనను కలిసి తాము వాణిజ్య ఒడంబడిక నుంచి వైదొలగనున్నట్టు చెప్పలేదని అమెరికా వాణిజ్యమంత్రి జమియెసన్ గ్రీర్ చెప్పారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్న దేశాలు 'మంచి బాలురు' అని వారు 'మంచి బాలురు'గానే ఉండిపోవాలని ఆయన పరోక్షంగా సూచిస్తున్నారు. ట్రంప్ అయితే సూటిగా హెచ్చరికలు జారీ చేశారు. అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం నుంచి వైదొలిగిన దేశాలపై చాలా కఠినమైన భారీ సుంకాలు విధిస్తామని ఆయన ఇప్పటికే రెండుసార్లు హెచ్చరించారు. మంచి బాలురు మంచి బాలురుగా ఉండకుండా ఎదురుతిరిగితే అందుకు తగిన శిక్ష నెదుర్కోవలసి ఉంటుందనేది ట్రంప్ హెచ్చరికలలో అంతర్ గర్భితంగా ఉన్న బెదిరింపు. ట్రంప్ మాటలను తేలిగ్గా తీసుకోవడానికి వీలులేదు. ఈ పెద్దమనిషి చపలచిత్తుడు. పైగా పక్షపాత వైఖరులతో వ్యవహరించే వ్యక్తి. సుంకాలను కేవలం పన్నులుగా కాకుండా ఆయుధాలుగా ఆయన పరిగణిస్తున్నారు. ప్రపంచ దేశాలన్నీ ఏకమై అమెరికాకు వ్యతిరేకంగా నిలబడాలని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా పిలుపునిచ్చారు. అర్థవంతమైన, అవశ్యం పాటించవలసిన పిలుపు అది. బహుశా చైనా మినహా, మరే దేశమూ అమెరికాను ఒంటరిగా ధిక్కరించగల స్థితిలో లేదు. అసమానతలు అనంతంగా ఉన్న ప్రపంచమిది. అత్యంత శక్తిమంతమైన దేశాధ్యక్షుడు నియమరహితంగా ఎవరూ ఊహించలేని రీతుల్లో వ్యవహరిస్తున్నారు. అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలకు భారత్ తలొగ్గింది. జపాన్, దక్షిణ కొరియా లాంటి అభివృద్ధి చెందిన దేశాలకూ ఈ పరిస్థితి తప్పలేదు. అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో ప్రజాదరణను కోల్పోతున్నారు. ఆయన పాలనప్రశస్తంగా ఉందని అంగీకరిస్తున్నవారు అంతకంతకూ తగ్గిపోతున్నారని పలు సర్వేలు ధ్రువీకరిస్తున్నాయి. ఉద్యోగాలు దుర్లభమైపోతున్నాయి. ధరలు భరించలేని రీతిలో పెరిగిపోతున్నాయి. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతోంది. ట్రంప్ అనుసరిస్తున్న వలసల వ్యతిరేక విధానానికి ప్రజామోదం ఉన్నది. అయితే దానిని అమలుపరుస్తున్న తీరుతెన్నులు మానవ హక్కులు, బాలల హక్కులు, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని హరించివేస్తున్నాయి. అమెరికా అంతర్గత వ్యవహారాలలో పరిణామాలు ట్రంప్ పలుకుబడిని దెబ్బతీశాయి. ఆయన రాజకీయ ప్రాబల్యాన్ని బలహీనపరిచాయి.

# శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్ కుటుంబం



### - తిరుమలలో వాసుపల్లి సాకేత్, శ్రావణి నూతన దంపతులు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రెండవ కుమారుడు వాసుపల్లి సాకేత్, శ్రావణి వివాహ వేడుకలు ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. ఈ మేరకు నవ దంపతులతో వాసుపల్లి గణేష్ కుమార్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వారి వివాహ దాంపత్య జీవితం సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఇష్ట దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయాన్నీ సందర్శించారు. స్వామివారి దర్శనం అనంతరం విశాఖకు బయలుదేరి రానున్నారు. తన కుమారుని వివాహ వేడుకలు హాజరైన పెద్దలకు, నేతలకు, కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు కుటుంబ సభ్యులకి మరొకసారి వాసుపల్లి గణేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖలో ఘనంగా ప్రారంభించిన ముకుంద జ్యువెలర్స్ ఫ్యాక్టరీ ఔట్లెట్





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖలో ముకుంద జ్యువెలర్స్ మొట్టమొదటి ఫ్యాక్టరీ ఔట్లెట్ నూతన బ్రాంచ్‌ని ప్రారంభించింది. ఇప్పటికే తెలంగాణలో 9 బ్రాంచ్‌లతో దిగ్విజ యం కొనసాగుతున్న ముకుంద జ్యువెలరీ తన పదవ బ్రాంచ్ విశాఖలో ప్రారంభించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు పరుశురాంరాజు సంస్థ ఫౌండర్ నర్సింహరెడ్డి విశాఖ బ్రాంచ్‌ను ప్రారం భించారు. ప్రతి ఒక్కరికి బంగారం అందించాలన్న ఉద్దేశ్యం తో ముకుంద జ్యూలరీ సంస్థ పని చేస్తుందని సంస్థ డైరెక్టర్ నికతరెడ్డి తెలిపారు. మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కస్టమర్లకు కృతజ్ఞతలు తెలిపుతూ అలాగే ఏపిలో మరెన్నో బ్రాంచ్లను ప్రారంభిస్తామని. ఎలాంటి మేకింగ్ చార్జెస్ మజూరి చార్జీలు లేకుండా అతి తక్కువ తరుగుతో పాటు ఉచిత సర్వీస్ ఇస్తున్నట్లు సంస్థ ఎండి నర్సింహ రెడ్డి తెలిపారు. ప్రారంభ సందర్భంగా కస్టమర్లకు అనేక ఆఫర్లు అందుబాటులో ఉంచమని విశాఖతో పాటు గాజువాకలో సైతం మరో బ్రాంచ్ ప్రారంభిస్తామని సంస్థ డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ప్రతినెల సులభ వాయిదాలతో స్కీమ్స్. మరోవైపు ఎక్కడా లేని విధంగా గోల్డ్ డిపాజిట్ స్కీము లక్షకు పైగా కొనుగోలు చేసిన వారికి సిల్వర్ కాయిన్స్ అందచేస్తున్నారు.

# వీరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

### - అబ్బురపరిచిన విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా మనుబోలు మండలం వీరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది హై స్కూల్ విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలను ప్రదర్శించి అబ్బురపరిచారు. భౌతిక శాస్త్రవేత్త భారతరత్న చంద్రశేఖర వెంకట రామన్ రామన్ ఎఫెక్ట్ గురించి వారి జీవిత విశేషాలను వారు చేసిన సేవలను గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీకాంత రావు సైన్స్ ఉపాధ్యాయులు పీకే శ్రీనివాసులు వైఎస్ సరస్వతి ఎంతో విపులంగా విద్యార్థుల విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అనేక రకాల చార్టులు అనేక రకాలైన ప్రయోగాలు డిస్ప్లే చేయడం జరిగింది. అందులో భాగంగా వారికి బహుమతులను కూడా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా బోయిదాస్ పద్మా రత్నం ప్రభావతి శైలజ ఉపాధ్యాయుల కూడా మాట్లాడడం జరిగింది. సివి రామన్ ఫోటోకు ప్రధానోపాధ్యాయులు పుష్పమాలను అలంకరించారు.

# కాకినాడ జిల్లా బాణాసంచా పేలుళ్ల కారణాలపై విచారణ చేస్తున్నాం : పవన్ కల్యాణ్

**కాకినాడ జిల్లా, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లాలో ఓ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడులో 18 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన సమయంలో 30 మంది కార్మికులు బాణసంచా కేంద్రంలో ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన ఆయన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ భరోసా కల్పించారు. ఈ దురదృష్టకర ఘటన గురించి తెలియగానే కాకినాడ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నానని అన్నారు. కాకినాడ కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పుకొచ్చారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేశారని తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ నుంచి ఇంకా పేలుళ్లు వస్తున్నాయని అధికారులు తెలిపారన్నారు. ఈ పేలుళ్లకు కారణాలపై విచారణ చేస్తున్నామని అన్నారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారు లను ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు.

# డిసిసిబి చైర్మన్‌చే మిస్టర్ ఆంధ్ర పోస్టర్లు ఆవిష్కరణ



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలో మార్చి 8 తేదీన జరగబోయే మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ పోస్టర్‌ను జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ఆవిష్కరించారు. ఆర్గనైజర్ యమల మౌనేంద్ర వారి మిత్రబృందంతో నిర్వహిస్తున్న మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలు విజయవంతం అవ్వాలని కాంకిస్తూ ఇలాంటి గొప్ప కార్యక్రమం చేస్తున్న మౌనేంద్ర బృందాన్ని డిసిసిబి చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసు పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ వంగలపూడి సతీష్, కేశవ పట్టాభిరామ స్వామి ఆలయ చైర్మన్ దుళ్ల నాగేంద్ర, ధరణి కోట యోహాను, బండి రఘుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి



**కాజులూరు, (రాజధాని వార్తలు):** సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకుని ప్రతీ విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలని ఎంఈఓలు డేవిడ్, జాన్ అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని మండలంలోని గొల్లపాలెం, కాజులూరు జెడ్పీ హైస్కూల్లలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో తయ్యారు చేసిన ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించారు. కాజులూరు జెడ్పీ హైస్కూల్లో సైన్స్ ఉపాధ్యాయుడు చింతా నారాయణమూర్తి ఆద్వర్యంలో క్విజ్, వ్యాసరచన పోటీలు, విద్యార్థులు సాంకేతిక ప్రదర్శనతో పాటు లఘు నాటి కలు, శాస్త్రీయ నృత్యప్రదర్శనలు అబ్దుల్కాలం తదితర శాస్త్రవేత్తల వేషదారణలతో వారి ఖ్యాతిని వివరిస్తూ ప్రసంగాలు, రంగవల్లీ పోటీలు నిర్వహించారు. అధికారులు, స్థానిక నాయకులు విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి అన్ని విభాగాలలోనూ ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో విజేతలైన వారికి బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా ఎంఈఓలు డేవిడ్, జాన్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలను బట్టీపట్టే విదానాన్ని విడనాడి ప్రతీ అంశంపైనా అవగాహన పెంచుకునే విదానాన్ని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు ఎస్ఎస్వి సుశీలామణి, మార్ని విష్ణుమూర్తి, పీడి సునీల్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** ప్రపంచ టైలర్స్ డే పురస్కరించుకొని పెద్దాపురం మెయిన్ రోడ్‌లో పెద్దాపురం టైలర్స్ అసోసియేషన్ టైలర్స్ డే కార్యక్రమం అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పాల్గొని కుట్టు మిషన్ సృష్టికర్త "ఏలీయాన్ హువే" చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు టైలర్‌లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రియాంక యాక్టింగ్.. జక్కన్న ఏమన్నారో చూశారా?





హాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా లేటెస్ట్‌గా నటించిన యాక్షన్ థ్రిల్లర్ ది బ్లఫ్ మూవీ మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో విడుదలైన ఆ సినిమా ప్రేక్షకులను అలరిస్తుండగా.. ప్రియాంక యాక్టింగ్‌పై సినీ ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి రెస్పాండ్ అయ్యారు. సినిమాలో ప్రియాంక ఎమోషన్స్, యాక్షన్ ఈక్వల్‌గా చూపిస్తూ ఆకట్టుకుందని రాజమౌళి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. వెంటవెంటనే ఎక్స్‌ప్రెషన్స్ మార్చాల్సిన సీన్స్‌లో ఆమె యాక్టింగ్ ఎంతో నేచురల్‌గా ఉందని అన్నారు. అలాంటి పాత్రలను నమ్మకంగా చేసే హీరోయిన్స్‌లో ప్రియాంక ముందుంటారని ప్రశంసలు కురిపించారు. ది బ్లఫ్ మూవీ ఆమె టాలెంట్‌కు బెస్ట్ ఎగ్జాంపుల్ అంటూ కొనియాడారు. ముఖ్యంగా బ్లఫ్ మూవీలో యాక్షన్ సీక్వెన్స్‌లు చాలా బాగున్నాయని, సినిమాను పూర్తిగా ఆస్వాదించానని కూడా వెల్లడించారు. అయితే ప్రస్తుతం రాజమౌళి డైరెక్షన్‌లో ప్రియాంక యాక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. జక్కన్న దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా రూపొందుతున్న అడ్వెంచర్ డ్రామా వారణాసిలో ప్రియాంక కీలక పాత్ర పోషిస్తున్నారు. సినిమాలో మందాకిని అనే పవర్ ఫుల్ రోల్‌లో కనిపించనుండగా.. కొన్ని రోజుల క్రితం ఆమె ఫస్ట్ లుక్ రిలీజ్ అయ్యి మంచి రెస్పాన్స్ అందుకుంది. ప్రస్తుతం ఆ మూవీ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఆ సినిమాను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మాత కేఎల్ నారాయణ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు.

కథను ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ అందించారు. వారణాసి మూవీకి ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. విజువల్ ఎఫెక్ట్స్, భారీ యాక్షన్ సీన్స్, ఇంటర్నేషనల్ రేంజ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో సినిమాతో ఐమ్యాక్స్ అనుభూతిని ఇచ్చేలా రూపొందిస్తున్నారు మేకర్స్. ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో సినిమాను 2027 ఏప్రిల్ 7న విడుదల చేయాలని ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఇప్పటికే సినిమాపై ఆడియన్స్‌తో పాటు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ది బ్లఫ్ మూవీతో అందరినీ ఆకట్టుకున్న.. తన యాక్టింగ్ టాలెంట్‌ను ప్రూవ్ చేసుకున్న ప్రియాంకకు రాజమౌళి వంటి దిగ్గజ దర్శకుడి ప్రశంసలు రావడం విశేషం. మరి ఆమె వారణాసిలో తన యాక్టింగ్‌తో ఎంతలా మెప్పిస్తారో తెలియాలంటే ఇంకా కొన్ని నెలలు వెయిట్ చేయాల్సిందే.

# 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' ట్రైలర్.. ఎలా ఉందంటే?




టాలీటాలీవుడ్‌లో ఫ్యామిలీ ఎంటర్టైనర్లకు మళ్ళీ క్రేజ్ పెరుగుతున్న వేళ.. ఎంటర్టైన్మెంట్‌తో పాటు క్రైమ్ కామెడీ ఎలిమెంట్స్‌తో వస్తున్న తాజా చిత్రం సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని. మార్చి 6వ తేదీన థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్న ఆ సినిమాపై ఇప్పటికే ఆడియన్స్‌లో పాజిటివ్ బజ్ ఉంది. హీరోగా నటిస్తూ.. నిర్మాతగా సీనియర్ యాక్టర్ శివాజీ వ్యవహరిస్తుండగా, చాలా కాలం తర్వాత ఆయన సరసన లయ కనిపించడం ఆసక్తి రేకెత్తిస్తోంది. విడుదల బాధ్యతలను ప్రముఖ నిర్మాతలు బన్నీ వాసు, వంశీ నందిపాటి తీసుకోవడం విశేషం. ప్రముఖ ఓటీటీ ఈటీవీ విన్ ఒరిజినల్‌గా రూపొందుతున్న ఆ సినిమా ట్రైలర్ రీసెంట్‌గా రిలీజ్ అవ్వగా.. అందరినీ ఆకట్టుకుంటోంది. దర్శకుడు సుధీర్ శ్రీరామ్ కథను సరదాగా, వేగంగా నడిపిస్తూ కామెడీతో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను యాడ్ చేసినట్లు క్లియర్‌గా తెలుస్తోంది. తాజాగా విడుదలైన ట్రైలర్ ఫస్ట్ ఫ్రేమ్ నుంచే నవ్వులు పూయిస్తుంది. రోహన్ మీమ్ స్టైల్ సీన్‌తో మొదలయ్యే గ్లింప్స్.. ఓ సాధారణ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ లైఫ్ చుట్టూ తిరుగుతుంది. భార్యాభర్తల మధ్య జరిగే సరదా తగాదాలు, చిన్న చిన్న గొడవలతో కథ మొదలవుతుంది. అయితే లయ తన భర్త శివాజీని లంచం తీసుకోవాలని ఒత్తిడి చేయడం కథను ఒక్కసారిగా కొత్త మలుపు తిప్పుతుంది. అక్కడి నుంచి శివాజీ, లయ జర్నీ మొదలై పోలీసులు, గూండాల బెడద, అనుకోని సంఘటనలతో కథ ముందుకు సాగుతుంది. నార్మల్ సిచువేషన్ ఎలా గందరగోళంగా మారుతుందో దర్శకుడు కామెడీతో చూపించిన విధానం ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా భార్య, కొడుకు వల్ల శివాజీ చిక్కుల్లో పడటం, దాని వల్ల వచ్చే ఇబ్బందులు ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచాయి. లయ పాత్ర సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తోంది. క్రేజీగా డిజైన్ చేసిన ఆమె రోల్‌లో ఎనర్జీ, అల్లరి, ఇంట్రెస్టింగ్ ట్విస్టులు కనిపిస్తున్నాయి. శివాజీ-లయ జంట మధ్య కెమిస్ట్రీ పాత రోజుల్ని గుర్తు చేస్తూ, ప్రేక్షకులకు వింటేజ్ ఫీలింగ్‌ను ఇస్తోంది. కామెడీ పరంగా సినిమా స్ట్రాంగ్‌గా కనిపిస్తోంది. ప్రముఖ నటుడు అలీ, కామెడీ స్టార్ ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ తమ టైమింగ్‌తో నవ్వులు పంచేలా ఉన్నారు. వీరి సన్నివేశాలు ట్రైలర్‌కు ఎక్స్ట్రా జోష్ తెచ్చాయి. ఎనర్జిటిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, క్లీన్ అండ్ క్లియర్ ఎడిటింగ్, స్పీడ్ నేరేషన్ ట్రైలర్‌ను మరింత ఎంగేజింగ్‌గా మార్చాయి. ఏదేమైనా సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని మూవీ నవ్వులు, థ్రిల్స్, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన పక్కా థియేట్రికల్ ఎంటర్టైనర్‌గా ఉండనున్నట్లు కనిపిస్తోంది. మరి మార్చి 6న థియేటర్స్‌లో రిలీజ్ కానున్న ఆ మూవీ ప్రేక్షకులను ఎలా అలరిస్తుందో వేచి చూడాలి.

# దళపతి వల్ల స్ట్రగుల్స్..రాకింగ్ స్టార్ యష్ వల్ల హ్యాపీ!





కన్నడ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ ఏడాది ఒకేసారి తమిళ, తెలుగు భాషల్లో ఎంట్రీ ఇస్తోంది. ఇదే సమయంలో కన్నడతో పాటు తమిళ, తెలుగు భాషల్లో భారీ సినిమాలని నిర్మిస్తోంది. ఇప్పటికే కోలీవుడ్‌లో స్టార్ హీరో దళపతి విజయ్ కథానాయకుడిగా ఆయన చివరి యూవీ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ జన నాయగన్‌ని నిర్మించింది. దీన్ని జనవరి 9న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేసింది. కానీ సెన్సార్ వివాదం కారణంగా సినిమా పోస్ట్ పోన్ కావడం, కేసు మద్రాస్ హైకోర్టు వరకు వెళ్లడంతో మేకర్స్ కొంత ఇబ్బందికి లోనయ్యారు. దళపతి విజయ్‌కి ఈ మూవీ ఫేర్‌వెల్ ఫిల్మ్ అవ్వాలని శతవిధాల ప్రయత్నించారు కానీ దాని వెనక రాజకీయ కోణం ఉండటంతో సినిమా రిలీజ్ మా చేతులు దాటిపోయిందని తీవ్ర ఆవేదనకు గురయ్యారు. అయితే ఇదే సమయంలో కన్నడ రాకింగ్ స్టార్ యష్ కథానాయకుడిగా టాక్సిక్ వంటి పాన్ ఇండియా మూవీని ఇదే కేవీఎన్ ప్రొడక్షన్స్ అదినేత వెంకట్ కె.నారాయణ అత్యంత భారీ స్థాయిలో నిర్మించారు. ఆయతో కలిసి హీరో యష్ కూడా ఈ మూవీకి నిర్మాణ భాగస్వామిగా వ్యవహరించారు. గీతూ మోహన్ దాస్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా మార్చి 19న బారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజ్ కాబోతోంది. జన నాయగన్ విషయంలో తీవ్ర ఆవేదనకు గురైన నిర్మాత వెంకట్ కె.నారాయణ టాక్సిక్ విషయంలో మాత్రం ఫుల్ హ్యాపీగా ఉన్నారట. జన నాయగన్ బడ్జెట్ రూ.300 కోట్లు. సినిమా రిలీజ్ ఆలస్యం అవుటుందదడంతో బిజినెస్ పరంగా అంత పెద్ద మొత్తం బ్లాక్ అయిపోయింది. అయితే యష్ నటించిన -టాక్సిక్- పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. దీనికి ప్రధాన కారణం హీరో యష్ కావడంతో మేకర్స్ ఆనందంగా ఉన్నారట. విషయం ఏంటంటే భారీ స్థాయిలో ఓ హాలీవుడ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా నిర్మాణం పరంగా బడ్జెట్ అంచనాలు దాటిపోయిందట. అయితే ఆ విషయం తెలుసుకున్న యష్ తన రెమ్యునరేషన్‌ని వదులుకుని సినిమా నిర్మాణంలో భాగస్వామి అయ్యారట.

లాభాల్లో వాటా పద్దతిలో ఈ మూవీకి యష్ భాగస్వామిగా వ్యవహరిస్తుండటంతో నిర్మాత వెంకట్ కె. నారా యణ చాలా హ్యాపీగా ఫీలవుతున్నాడని తెలిసింది. ఈ పద్దతిని స్టార్ హీరోలు మాత్రమే గత కొంత కాలంగా పాటిస్తున్నారు. షారుక్ ఖాన్, చిరంజీవి వంటి వారు మాత్రమే సినిమా లాభాల్లో వాటాల రూపంలో పారితోషికాలని తీసుకుంటున్నారు. ఆ ఫార్ములాని టాక్సిక్ మూవీకి యష్ ఫాలో అవుతుండటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇక ఈ సినిమాకు సంబంధించిన మరో విశేషం ఏంటంటే దీనికి దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌తో కలిసి యష్ స్టోరీ అందించడం. దీంతో తన అభిమానులు ఆశించిన అంశాలని చాలా వరకు ఇందులో యష్ పొందుపరిచినట్టుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే కేజీఎఫ్ 2 తరువాత యష్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అభిమానులు, సినీ ప్రియులు ఈ మూవీ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రేక్షకుల నుంచి భారీ డిమాండ్ ఉండటంతో బిజినెస్ కూడా భారీగానే జరిగినట్టుగా ఇన్‌సైడ్ టాక్.

# ఆయా షేర్ హుక్ స్టెప్ వెనుక నాని కష్టం!



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని నటిస్తున్న లేటెస్ట్ మూవీ ది ప్యారడైజ్ నుండి విడుదలైన 'ఆయా షేర్' సాంగ్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ముఖ్యంగా ఆ పాటలోని హుక్ స్టెప్ ఇప్పుడు ఎక్కడ చూసినా ట్రెండ్ అవుతోంది. అయితే, ఈ అదిరిపోయే స్టెప్ వెనుక నాని పడ్డ కష్టం అంతా ఇంతా కాదు. భుజం గాయంతో బాధపడుతున్నా సరే, ఏమాత్రం కాంప్రమైజ్ కాకుండా ఆ సాంగ్ పూర్తి చేసాడని, ఆ సాంగ్ కొరియోగ్రాఫర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఆ వివరాలు చూద్దాం..కొరియోగ్రాఫర్ సుధన్ మాస్టర్ రీసెంట్‌గా ఈ పాట గురించి ఒక ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సాంగ్ షూటింగ్‌కు ముందే ఒక భారీ యాక్షన్ సీక్వెన్స్ చేస్తుండగా నాని భుజానికి తీవ్రమైన గాయమైందట. ఇక నొప్పితో ఇబ్బంది పడుతున్నా సరే, సాంగ్ ఎనర్జీ తగ్గకూడదని నాని పట్టుబట్టి ఆ హుక్ స్టెప్‌ను ప్రాక్టీస్ చేశారు. అందరూ ఆశ్చర్యపోయేలా ఆ వైరల్ హుక్ స్టెప్‌ను ఎలాంటి బ్రేక్ లేకుండా ఒకే షాట్‌లో, ఒకే టేక్‌లో ఓకే చేసేశారట. నాని అంకితభావం చూసి యూనిట్ మొత్తం ఫిదా అయిపోయింది అని ఆయన తెలిపారు. శ్రీకాంత్ ఓదెల మార్క్ మాస్.. విలన్‌గా మోహన్ బాబు: శ్రీకాంత్ ఓదెల-నాని కాంబినేషన్‌లో 'దసరా' వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత వస్తున్న సినిమా కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ చిత్రంలో నానిని ఇదివరకు ఎన్నడూ చూడని ఊర మాస్ లుక్‌లో చూపించబోతున్నారు శ్రీకాంత్. దీనికి తోడు కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ఈ సినిమాలో పవర్‌ఫుల్ విలన్ పాత్ర పోషిస్తుండటం విశేషం. నాని, మోహన్ బాబు మధ్య వచ్చే సీన్లు వెండితెరపై నిప్పులు చెరుగుతాయని టాక్. ఇక యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం నాని తన మేకోవర్‌ను కూడా పూర్తిగా మార్చేశారు.

ఈ పాటలో జడలు వేసి మరీ ఫ్యాన్స్‌ను ఆశ్చర్య పరిచాడు. మేకర్స్ మొదట ఈ సినిమాను మార్చి నెలలోనే విడుదల చేయాలని ప్లాన్ చేశారు. కానీ, క్వాలిటీ విషయంలో ఎక్కడా తగ్గకూడదని, షూటింగ్ పనులు పెండింగ్‌లో ఉండటంతో సినిమాను ఆగస్టు 21కి వాయిదా వేశారు. ఇక 'దసరా' సినిమా బాక్సాఫీస్ వద్ద ఏ రేంజ్‌లో రికార్డులు సృష్టించిందో మనకు తెలిసిందే, ఇప్పుడు అదే కాంబో రిపీట్ అవుతుండటంతో 'ది ప్యారడైజ్' పై ట్రేడ్ వర్గాల్లో భారీ క్రేజ్ ఉంది. ఇక నాని బర్త్‌డే గిఫ్ట్‌గా వచ్చిన 'ఆయా షేర్' సాంగ్ ఆల్రెడీ బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో, సినిమా రిజల్ట్ కోసం ఫ్యాన్స్ కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు.

# ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పారిశ్రామిక ప్రగతికి శుభారంభం

**- రేగడిచిలక వద్ద గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఇథనాల్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన - ఇఫ్కో కిసాన్ సెజ్‌కు భూములిచ్చిన రైతుల 30 ఏళ్ళ కల నెరవేరింది - గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఇథనాల్ పవర్ ప్లాంట్ శంకుస్థాపనతో కోవూరు నియోజకవర్గంలో పారిశ్రామిక ప్రగతికి శ్రీకారం - 200 మందికి ప్రత్యక్షంగా మరో 500 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు - ఇఫ్కో కిసాన్ సెజ్ లో పరిశ్రమలు తీసుకొస్తానని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుంది - గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఇథనాల్ పవర్ ప్లాంట్ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రైతులకు ఉపయోగ కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి అడుగులు పడ్డాయి. కొడవలూరు మండలం రేగడిచిలక గ్రామం వద్ద కిసాన్ సెజ్‌లో గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఇథనాల్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన ఈ ప్రాంత పారిశ్రామిక ప్రగతికి నాంది పలికింది. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలతో పాటు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఇథనాల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కోవూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఇథనాల్ పవర్ ప్లాంట్ శంకుస్థాపనతో ఇఫ్కో కిసాన్ సెజ్ ఏర్పాటు కోసం మూడు దశాబ్దాల క్రితం భూములిచ్చిన రైతుల కల ఎట్టకేలకు నెరవేరిందన్నారు. ఢిల్లీలోని ఇఫ్కో కార్యాలయానికి వెళ్లి ఇఫ్కో ఛైర్మన్ దిలీప్ సింఘానియాతో కలిసి రేగడిచెలిక కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపన గురించి పలుసార్లు విజ్ఞప్తి చేసిన విస్షయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. తాను బీదా మస్తాన్ రావులు ఎంపీలుగా వున్న సమయంలో కిసాన్ సెజ్‌లో పరిశ్రమ శంఖుస్థాపన చేయడం తమ అదృష్టమన్నారు. కిసాన్ సెజ్‌లో 260 కోట్ల పెట్టుబడితో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఎనర్జీ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇథనాల్ ప్లాంట్‌లో 500 నుంచి 700 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు పెట్టేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతులకు ఉపయోగ కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి అడుగులు పడ్డాయి. కొడవలూరు మండలం రేగడిచిలక గ్రామం వద్ద కిసాన్ సెజ్‌లో గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఇథనాల్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన ఈ ప్రాంత పారిశ్రామిక ప్రగతికి నాంది పలికింది. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలతో పాటు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర గార్లు గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఇథనాల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోవూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఇథనాల్ పవర్ ప్లాంట్ శంకుస్థాపనతో ఇఫ్కో కిసాన్ సెజ్ ఏర్పాటు కోసం మూడు దశాబ్దాల క్రితం భూములిచ్చిన రైతుల కల ఎట్టకేలకు నెరవేరిందన్నారు. ఢిల్లీలోని ఇఫ్కో కార్యాలయానికి వెళ్లి ఇఫ్కో ఛైర్మన్ దిలీప్ సింఘానియాతో కలిసి రేగడిచెలిక కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపన గురించి పలుసార్లు విజ్ఞప్తి చేసిన విస్షయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. తాను బీదా మస్తాన్ రావులు ఎంపీలుగా వున్న సమయంలో కిసాన్ సెజ్‌లో పరిశ్రమ శంఖుస్థాపన చేయడం తమ అదృష్టమన్నారు. కిసాన్ సెజ్ లో 260 కోట్ల పెట్టుబడితో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఎనర్జీ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇథనాల్ ప్లాంట్‌లో 500 నుంచి 700 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు పెట్టేందుకు పలువురు పారిశ్రామిక వేత్తలు ఆసక్తి చూపుతున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఇఫ్కో కిసాన్ సెజ్‌లో గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఇథనాల్ పవర్ ప్లాంట్ శంకుస్థాపనతో కోవూరు నియోజకవర్గ పారిశ్రామిక ప్రగతికి సువర్ణ అధ్యాయం ఆరంభమైందన్నారు. తమ బిడ్డల భవిషత్తు కోసం ఇఫ్కో కిసాన్ సెజ్ కు భూములిచ్చి పరిశ్రమల కోసం 30 ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఈ ప్రాంత రైతులకు ఇథనాల్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన ఓ శుభవార్తలాంటిదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి మంత్రి లోకేష్‌ల ప్రత్యేక చొరవ కారణంగానే కిసాన్ సెజ్‌లో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటైందన్నారు. ఇథనాల్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించిన ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావులతో పాటు జిలా కలెక్టర్ హిమాన్షు శుక్లాలకు ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. ఈ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్వహణకు ఏడాదికి 1 లక్షా 50 వేల టన్నుల ధాన్యం అవసరమని దీంతో ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరగనుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు పెట్టేందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు తాను సంపూర్ణ సహకారం ఇస్తానని అయితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు రాష్టాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పొరుగు రాష్టంలో నెలకొల్పాలనుకున్న గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఇథనాల్ పవర్ ప్లాంట్‌ను సిఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని నెల్లూరు జిలాకు తీసుకువచ్చారన్నారు. క్రూడాయిల్‌లో 20 శాతం కలిపే ఇథనాల్ తయారు చేసే ఈ పరిశ్రమ ద్వారా ఈ ప్రాంత రైతులకు మరియు యువతకు ప్రయోజనకరంగా వుంటుందనన్నారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొత్త పరిశ్రమలు రాకపోగా రానున్న మిధాని లాంటి పరిశ్రమలు వెనక్కి పోయిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇఫ్కో కిసాన్ సెజ్ కోసం భూములు యిచ్చిన రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. కోవూరు ప్రాంత యువతను పారిశ్రామిక అవసరాల కోసం శిక్షణ ఇచ్చేందుకై విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవెలప్మెంట్ సెంటర్ నిర్వహణలో జిల్లా పరిశ్రమల శాఖ మరియు సెజ్ అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో కిసాన్ సెజ్ సిఇఓ సుధాకర్, గాయత్రి రెన్యువల్ ఎనర్జీ ఛైర్మెన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరావు, సాయిలతో పాటు అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కనుమరుగై పోతున్న చేనేత రంగాన్ని కాపాడుకుందాం

**- 76 లక్షల రూపాయల కేంద్ర నిధులతో పాటూరు చేనేత క్లస్టర్ సాకారం - పాటూరు, గుమ్మళ్ళ దిబ్బ గ్రామాలకు చెందిన దాదాపు 200 కుటుంబాలకు ఈ చేనేత క్లస్టర్ వల్ల లబ్ది - తొలి విడతగా 90 శాతం సబ్సిడీతో 84 చేనేత కుటుంబాలకు ఆధునిక నేత పరికరాలు అందజేత - చేనేత ఉత్పత్తులపై 5 శాతం జిఎస్‌టిని రాష్ట ప్రభుత్వమే భరిస్తూ నేతన్నలకు ప్రోత్సాహకం - చేనేత కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య భీమా సౌకర్యాన్ని త్వరలో అమలు చేయబోతున్నాం - నేతన్నలకు మాడ్రన్ డిజైన్లలో ప్రత్యేక శిక్షణ యివ్వాలన్న అవసరాన్ని గుర్తించి రూ. 5 కోట్లతో వ్యయంతో 4 వీవర్స్ కార్యశాలలు ఏర్పాటు - 30 ఏళ్ళ అనంతరం ఇఫ్కో కిసాన్ సెజ్ లో కదలిక రావడం కోవూరు నియోజకవర్గ యువత అదృష్టం - షుగర్ ఫ్యాక్టరీ రైతుల, కార్మికుల బకాయిలు చెల్లించేందుకు కృషి - కూటమి ప్రభుత్వ పాలనలో చేనేత రంగ పూర్వ వైభవానికి కృషి : ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నేతన్నల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పధకాలను సద్వినియోగం సద్వినియోగం చేసుకోవాలని కోరారు నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. చేనేత కుటుంబాలకు ఆధునిక నేత పరికరాలు అందచేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన వేమిరెడ్డి దంపతులకు స్థానిక చేనేత కార్మికులు మరియు కూటమి పార్టీల కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి చేనేత కుటుంబాలకు చేనేత క్లస్టర్ అమలులో భాగంగా 90 శాతం సబ్సిడీతో 84 చేనేత కార్మికులకు ఆధునిక నేత పరికరాలతో పాటు 25 మంది లబ్దిదారులకు 20 వేల సబ్సిడీతో 25 లక్షల ముద్రా రుణాల చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పాటూరు, గుమ్మళ్ల దిబ్బ చేనేత కార్మికుల దశాబ్దాల కలగా మిగిలిన చేనేత క్లస్టర్ తన హయాంలో సాధించడం సంతోషంగా ఉందన్నారు. చేనేత క్లస్టర్ ద్వారా నేతన్నలకు 76 లక్షల మేర లబ్ది జగనుందని తొలి విడతలో భాగంగా 28 లక్షల అర్హులైన 84 మంది నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక నేత పరికరాల అందచేస్తున్నట్టు పేరొకొన్నారు. మలి విడతలో చేనేత కార్మికులు కట్టాల్సిన 10 శాతం మొత్తాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చెల్లిస్తారని ఆయన నేతన్నలకు హామీ యిచ్చారు. చేనేతల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని వివిధ సబ్సిడీలు వర్తించే సంక్షేమ పథకాల గురించి అధికారులు చేనేత కార్మికులకు అవగాహన కల్పించాలని సూచించారు. చేనేతల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పధకాలను సాధనకై కృషి చేస్తానని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి మంత్రి లోకేష్‌లు చేనేత కార్మిక పక్షపాతులని అందుకే చేనేత ఉత్పత్తులపై 5 శాతం జిఎస్టీని భరిస్తూ నేతన్నలకు రాష్ట ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. విశాఖపట్నంలో మెగా యూనిటి హ్యాండ్ లూమ్ మాల్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లా నుంచి వారి నేత ఉత్పత్తులు విక్రయించుకునేలా అవకాశం కల్పించిందని రానున్న ఏప్రియల్ మాసం నుంచి చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పధకాన్ని అమలు చేస్తున్నట్టు ఆమె వెల్లడించారు. చేనేత ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్ కల్పించాలంటే నేతన్నలకు మాడ్రన్ డిజైన్లలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్న అవసరాన్ని గుర్తించి 5 కోట్లతో వ్యయంతో 4 వీవర్స్ కార్యశాలలు ఏర్పాటు చేస్తున్నారంటూ రాష్ట ప్రభుత్వం చేనేత సంక్షేమం విధానాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. చేనేత కార్మికులకు అండగా ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. 30 ఏళ్లుగా కదలిక లేని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో కదలిక తెచ్చిన ఘనత సిఎం చంద్రబాబు నాయుడుదని సెజ్‌లో గాయత్రి రెన్యూబుల్ ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ శంఖుస్థాపన కోవూరు యువత పాలిట స్వర్ణయుగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. కిసాన్ సెజ్లో త్వరలో రానున్న టాటా సోలార్ పవర్ తదితర పరిశ్రమల వివరాలను ఆమె తెలిపారు.

కోవూరు యువత ఉద్యోగాల కోసం పొరుగు రాష్టాలకు వెళ్లాల్సిన అవసరం రాదని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. షుగర్ ఫ్యాక్టరీ రైతుల, కార్మికుల బకాయిలు చెల్లిం చేందుకు కృషి చేస్తానన్నారు. తనను భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించిన కోవూరు ప్రజల రుణాన్ని కోవూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీర్చుకుంటానన్నారు. ఆర్‌డిఎస్ పథకంలో భాగంగా 2 కోట్ల 50 లక్షలతో విద్యుత్ లైన్స్ ఆధునీకరించామని ఇకపై కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ అందుబాటులో ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, అడిషనల్ డైరెక్టర్ ప్రసాద్‌రావు, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు యాకశిరి వెంకటరమణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు ఇంత మల్లారెడ్డి, సొసైటీ అధ్యక్షులు నాగారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, స్థానిక నాయ కులు పిచ్చుక మధుసూదన్ రావు, చింతలపూడి పెంచలయ్య, తాటిపర్తి విజయకుమార్, మైనారిటీ నాయకులు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దాం

**- చైతన్యజ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాల వివాహ ముక్త్‌ప్రచార రథం ప్రారంభోత్సవం - నెల్లూరు జిల్లాను బాల్య వివాహ రహితంగా మారుద్దాం - ఎంపి వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతి రెడ్డి**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని వారి నివాసం వద్ద బాల్య వివాహ నిర్మూలనకై చైతన్యజ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాల వివాహ ముక్త్ ప్రచార రథాన్ని పచ్చ జెండా ఊపి వేమిరెడ్డి దంపతులు ప్రారంభోత్సవం చేశారు. అధికారులు, స్వక్షంద సంస్థలే కాకుండా ప్రతి ఒక్కరు బాల్య వివాహ నిర్మూలనకై కృషి చేయాలని ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు.

ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలలోపు వివాహాలు చేయడం చట్ట రీత్య నేరమని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే 1098 మరియు 112 నెంబర్లకు ఫోన్ చేసి అప్రమత్తం చేయాలని సూచించారు. నెల్లూరు జిల్లాను బాల్య వివాహ రహితంగా మార్చే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్యజ్యోతి వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఐ శ్రీనివాస రావు, కోఆర్డినేటర్లు శంకరయ్య, మున్వార్, హరిబాబు మరియు వాలంటీర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గాధంశెట్టి శేఖరబాబు తదితరులు పాల్గొన్నారు.

# వేట్లపాలెం పేలుడు ఘటన దురదృష్టకరం

## - మృతుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకొని కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి - తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎంపీ చింతా అనురాధ



**అల్లవరం, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలోని వేట్లపాలెం సమీపంలో బాణాసంచా తయారీ కేంద్రంలో సంభవించిన భారీ పేలుడు ఘటన దురదృష్టకరమని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం (జోన్ 2) వర్కింగ్ ప్రెసిడెంట్, అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ అన్నారు. ఈ దుర్ఘటనలో 22 మందికి పైగా అమాయక కార్మికులు సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం, హృదయ విదారకమని ఆమె దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని అనురాధ ఆకాంక్షించారు. ఈ ప్రమాదానికి గురైన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే అండగా నిలవాలని అనురాధ కోరారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలను కోరారు. ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో పున రావృతం కాకుండా సంబంధిత శాఖలు బాణాసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కట్టుది ట్టంగా అమలు చేయాలని అనురాధ సూచించారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# కోరం లేక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మళ్లీ వాయిదా...!





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కోరం లేక మళ్లీ వాయిదా పడింది. ఇన్చార్జ్ కమిషనర్, డిఈ శశిధర్ శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమా వేశాన్ని చైర్మన్ గంగిరెడ్డి అరుణాకర్ కృష్ణమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేశారు.

కానీ కౌన్సిల్ సమావే శానికి హాజరు కావలసిన సభ్యులంతా రాకపోవడంతో కోరం లేక సమావేశాన్ని వాయిదా వేశారు. గత కొంతకాలంగా పలు సమావేశం కోరం లేకపో వడం వల్ల, మెజార్టీ వైసిపి సభ్యులు హాజరు కాకపోవడంతో తరచు వాయిదా పడుతోంది. శనివారం సాధన కౌన్సిల్ సమావేశం ప్రారంభించగా కేవలం ముగ్గురు సభ్యులు మాత్రమే హాజరు కావడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లుగా చైర్మన్ అరుణ కృష్ణమూర్తి ప్రకటించారు. సమావేశానికి మున్సిపల్ అధికారులు అంతా హాజరవగా తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు మినహా వైసిపి కౌన్సిలర్లు ఎవరూ హాజరు కాకపోవడంతో చేసేదిలేక సమావేశాన్ని చైర్ పర్సన్ అరుణ వాయిదా వేశారు.

# దోమల నివారణ చర్యలు చేపట్టాలి

**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** నాయుడుపేట మున్సిపా లిటీలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని నాయుడుపేట మండల సిఐటియు అధ్యక్షులు మహేష్ బాబు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ షేక్.ఫజులుల్లాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక క్రితం నిర్మించిన డ్రైనేజీ కాలవలు అస్తవ్యస్తంగా ఉండడంతో మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తుందని అన్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టకపోవడంతో దోమలు విస్తృతంగా వ్యాపించి పట్టణ ప్రజలను పీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని బిరదవాడలో కోతులు విజృంభించి ప్రజలపై దాడి చేస్తున్నాయని అన్నారు. సిఐటియు నాయకులు షేక్ అబ్దుల్లా, శివకవి ముకుంద మాట్లాడుతూ కోట్లాది రూపాయల వార్షిక ఆదాయం కలిగిన నాయుడుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి మాత్రం కనిపించడం లేదన్నారు. డ్రైనేజీ కాలువలను మరమ్మతుల చేయకపోవడం, దోమల నివారణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి, దోమల నివారణ చర్యలు చేపట్టకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ రెడ్డి, సతీష్, శ్రీనివాసులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలలు కాదు ..బాల మేధావులు





**తిరుపతి, (రాజధాని వార్తలు):** తిరుపతి పట్టణం ఎంఆర్ పల్లి, శాంతినగర్ నందుగల శ్రీ శేషాచల ఆంగ్ల మాధ్యమ పాఠశాల నందు ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు వారు తయారు చేసిన విజ్ఞాన నమూనాలను సందర్శకుల ప్రదర్శన కోసం ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. జాతీయ విజ్ఞాన దినోత్సవమును భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జరుపుకుంటారు. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ 28-02-1928న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచు కున్నాడు. ఆయన ఈ పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన ఈ రోజును (ఫిబ్రవరి 28) నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటున్నారు. అదేవిధంగా ఈ విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, వచ్చిన తల్లిదండ్రులకు వారు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్లను చక్కగా వివరించారు. ఈ సైన్స్ ఎగ్జిబిట్లలో ఓ విద్యార్థి తయారు చేసిన వర్కింగ్ మోడల్ రోబో అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉదయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం, మరియు రోబోటిక్స్ రంగాలలో రూపొందించిన వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారని, విద్యార్థులు తమ ప్రాజెక్టులను ధైర్యంగా వివరిస్తూ శాస్త్రీయ అవగాహన, సృజనాత్మకత మరియు పరిశోధనా నైపుణ్యాలను చూపించారని, తల్లిదండ్రులు హాజరై విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం మరియు ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష విద్యార్థులను అభినందించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గౌరవ వేతనం చెల్లిస్తేనే సభకు వస్తాం : ఎంపీటీసీల నిరసన గళం

## - 30 నెలల వేతన బకాయిలు.. మండల సభ బహిష్కరణ






**కరప, (రాజధాని వార్తలు):** గౌరవ వేతనం చెల్లిస్తేనే సభలకు హాజరవుతామని స్పష్టం చేస్తూ కరప మండల ఎంపీటీసీలు శనివారం నిరసన గళం వినిపించారు. గత 30 నెలలుగా గౌరవ వేతనాలు చెల్లించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. కరప మండల ప్రజాపరిషత్ ఆవరణలోని చంద్రన్న సమావేశ మందిరంలో మధ్యాహ్నం 2 గంటలకు జరగాల్సిన సర్వసభ్య సమావేశానికి సభ్యులు హాజరు కాకుండా బయటే నిరసన తెలిపారు. ఒక్కో సభ్యుడికి నెలకు రూ.3 వేల చొప్పున 30 నెలలకు రూ.90 వేల వరకు బకాయిలు ఉన్నాయని వారు తెలిపారు. వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశం ప్రారంభించేందుకు ఎంపీడీఓ జె.శ్రీనివాస్, ఏఓ బి.ఎల్. నరసింహం సభ్యులను లోపలికి రావాలని కోరినా వారు నిరాకరించారు. గౌరవ వేతనం చెల్లించేవరకు సమావేశాలకు హాజరుకాం అంటూ నినాదాలు చేశారు. కోరం లేకపోవడంతో సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. అనంతరం ఎంపీటీసీలు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే వంతం నానాజీ, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, ఎంపీడీఓలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీటీసీల గౌరవ వేతనాల సమస్యను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గౌరవ వేతనాల సమస్య పరిష్కారం అయ్యే వరకు సమావేశాలను బహిష్కరిస్తామని ఎంపీటీసీలు స్పష్టం చేశారు.

# కరపలో పంట కాలువ గట్టు దారిపై ఎమ్మార్వోకి రైతుల ఫిర్యాదు



**కరప, (రాజధాని వార్తలు):** రావువారి (వసంతకాలువ) పంట కాలువ గట్టుదారిని ఒక ఆసామీ మూసివేసి గోడ కట్టే ప్రయత్నం చేస్తున్నారని, దీనివల్ల పొలాలకు వెళ్లే దారి మూసికు పోతుందని స్థానిక రైతులు శనివారం తహసీల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. పెనుగుదురు-కరప ప్రధాన రహదారికి ఉత్తరం వైపు రావువారి పంటకాలువ పరిధిలో కరప, కొరిపల్లి, పెనుగుదురు గ్రామాలకు చెందిన వ్యవసాయ భూములు ఉన్నాయి. ఈ భూములకు ఆనుకుని సర్వే నంబరు 198లో 18.45 ఎకరాలు ల్యాండ్ సీలింగ్‌లో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. సీలింగ్ భూములకు చేర్చి తూర్పు వైపు కాలువ ఉంది. రైతులు వెళ్లడానికి, పండించిన పంట తీసుకు రావడానికి ట్రాక్టర్లు, రెండెడ్ల బండ్లు, వరికోత మిషన్లు ఈ కాలువ గట్టు మార్గానే సాగిస్తారు. ఈ భూములకు పడమర వైపు లేఅవుట్ వేసిన ఆసామీలు, సీలింగ్ భూముల ఆసామీల మధ్య కోర్టులో దావాలు, గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సీలింగ్ భూముల ఆసామీ మెయిన్ రోడ్డు నుంచి పంటకాలువ గట్టు మార్గానికి అడ్డుగా గోడ కట్టే ప్రయత్నానికి రైతులు అడ్డుకున్నారు. దీంతో కాలువ గట్టు మార్గం మూసివేస్తే రైతులకు ఆటంకం కలుగుతుందని, రైతుల కరెడ్ల ఈశ్వరరావు, వాసంశెట్టి రామకృష్ణ, సీహెచ్ కుమార్, డి. సుబ్బారావు, పెంకే వీరబాబు పేరిట సంతకాలు సేకరించి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. రైతులపై ఎలాంటి దావాలు లేవని, రివాజు మార్గానికి అవరోధాలు రాకుండా రక్షణ కల్పించాలని కోరారు. తహసీల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాలువ గట్టు మార్గాన్ని ఎవరూ అడ్డుకోలేరని, రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు వెనుతిరిగారు.

# కరప మండల సర్వసభ్య సమావేశం వాయిదా : ఎంపీటీసీలు నిరసన

## - ఎమ్మెల్యే పంతం నానాజీ సమీక్షతో కొనసాగిన కరప మండల అభివృద్ధి చర్చ





**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం, స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మీ సత్తి బాబు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, సభ ప్రారంభానికి ముందే ఎంపీటీసీ సభ్యులంతా ఏకతాటిపై నిలిచి సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. గత 30 నెలలుగా తమకు రావాల్సిన గౌరవ వేతన బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, పదవీకాలం మరో ఆరు నెలల్లో ముగుస్తున్నా అధికారుల నుంచి హామీలు మాత్రమే వస్తున్నాయని సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే పంతం నానాజీ స్వయంగా జోక్యం చేసుకుని బకాయిల విషయంలో తీర్మానం చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని నచ్చజెప్పినా సభ్యులు శాంతించలేదు. తమ నిరసనను గౌరవించాలని కోరుతూ వారు సమావేశ మందిరం నుంచి వెనుదిరిగారు. సభ్యుల గైర్హాజరీతో సమావేశం వాయిదా పడినా, ఎమ్మెల్యే పంతం నానాజీ అధికారులతో కలిసి శాఖల వారీగా మండల అభివృద్ధిపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే కరప మండలంలో రూ.135 కోట్లు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఖర్చు చేశామని ఎమ్మెల్యే వివరించారు. రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సేవల్లో ఎక్కడా జాప్యం జరగకూడదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమీక్షలో కరప మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్య తలు చేపట్టిన ముద్రగడ రమేష్‌ను ఎమ్మెల్యే సభకు పరిచయం చేశారు. ఆయన సేవలు మండల అభివృద్ధికి మరింత అభివృద్ధి ఆకాంక్షించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య, పశుసంవర్ధక, వ్యవ సాయ, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ హౌసింగ్, విద్యా శాఖల అధికారులు డాక్టర్ వి.యాం జలిన్, డాక్టర్ ఎం.రవికిరణ్, ఇమ్మిడిశెట్టి సత్య, సానా ఈశ్వరప్రసాద్, ఎ.వర్ధన్, జి.శైలజ, పి.నాగేష్, కె.బుల్లికృష్ణవేణి, పి.సత్యనారాయణ తదితరులు మండల పనుల పురోగతిని వివరించారు. ఎంపీటీ సీల నిరసనతో ప్రారంభమై, అభివృద్ధి నివేదికలతో ముగిసింది.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ప్రజా బంధు వాసంశెట్టి సుభాష్



సమాజంలో అందరూ నాయకులు కాలేరు. నాయకులైన వారందరూ ప్రజా సేవకులు కారు. ప్రజల్లో నుంచి వచ్చి ప్రజలను ప్రేమించి, ప్రజల కోసం పనిచేసి, ప్రజాసేవే పరమావదిగా సేవలందించేవారు నాయకులైతే ఆ ప్రజలకు ఎంతో మేలు. వారిజీవితాలకు వెలుగు.అలా ప్రజలంటే ప్రాణమిచ్చే నాయకుల్లో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఒకరు. ఆయన ప్రజల కోసం చేసే సేవ అంతా ఇంతా కాదు.తన జీవిత పర్యంతం ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నారు. అడిగినవారికి లేదనకుండా సాయపడుతూనే ఉన్నారు. చిన్న అవసరాలు నుంచిమొదలు పెద్ద అవసరాలను కూడా ప్రజలకు తీర్చుతూ వైద్య సేవల విషయంలో ఎంతో చేస్తున్నారు. ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టారు. ఎంతోమంది జీవితాలకు వెలుగునిచ్చారు. అంత గొప్ప ప్రజా నాయకుడు వాసంశెట్టి సుభాష్. వ్యాపారంలో వచ్చే లాభాలను సహజంగా ఎవరైనా ఆస్తులు కూడబెట్టుకుంటారు. కాని వాసంశెట్టి సుభాష్ తన ఆదాయాన్ని ప్రజలకు పంచుతూ ఉంటారు. ప్రజల కోసం ఖర్చు చేస్తుంటారు.ప్రజాభిమానం సంపాదించుకుంటున్నారు. ఇది కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గొప్పదనం. గొప్పగుణం. అందుకే ఆయన ఆదర్శవాదితో పాటు ప్రజానేతగా కొనియాడుతున్నారు. పార్టీలకు అతీతంగా ఆయనను ప్రజా బంధువుగా గౌరవిస్తారు. ఆయనను అభిమానిస్తారు. వాసంశెట్టి సుభాష్‌కు ప్రజలంటే ఎంత ప్రాణమో, ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అంటే అంత దైవ సమానం. చంద్రబాబు అంటే సుభాష్‌కు గౌరవం, గురుతుల్యులుగా భావిస్తారు. అంతగా చంద్రబాబు నాయుడును ఆరాధిస్తారు. ఆయన తెలుగుదేశం పార్టీలో చేరిన నాటినుంచి పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూనే ఉన్నారు. మరో ఇరవై ఏళ్ళు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండేవిధంగా యువ నాయకుడు నారా లోకేష్ దళంలో సభ్యుడిగా పని చేస్తున్నారు. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తెలుగుదేశం తిరుగులేని శక్తిగా మార్చడం కోసం ఆయన కృషి చేస్తున్నారు.భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేయాలంటే ఇతర పార్టీలు వెనుకడుగు వేసేంత బలంగా మార్చాలన్నా కసితో పనిచేస్తున్నారు. ప్రజాసేవ తర్వాతే రాజకీయాలకు ప్రాధాన్యతనిచ్చే వాసంశెట్టి సుభాష్ అంటే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రజలకు ప్రాణం. ఆయనతో ప్రత్యక్షంగా సేవలందుకోనివారు చాలా తక్కువగా ఉంటారు. అంతలా ఆయన ప్రజలకు సేవ చేస్తున్నారు. ఆ సేవను ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరు. సహజంగా ఏ సామాజిక సేవకుడైనా సరే తన ప్రాంతం, తన జిల్లావరకు మాత్రమే సేవ చేయడం కనిపిస్తుంది. కాని వాసంశెట్టి సుభాష్ ఒక్క కోనసీమ జిల్లాకే పరిమితం కాలేదు. అటు కాకినాడ, ఇటు తూర్పుగోదావరి జిల్లాలో కూడా సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు. ఆయన పుట్టి పెరిగింది కోనసీమ జిల్లా అమలాపురం. అంతమాత్రనా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాను విస్మరించలేదు.పుట్టిన జిల్లాకు సేవలందించారు. ఆదరించిన జిల్లాలను కడుపులో పెట్టుకున్నారు. ఇలాంటి నాయకుడు బహుశ ప్రపంచంలో ఎక్కడ ఉండరేమో అంటే అతిశయోక్తి కాదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చేసిన ఆధ్యాత్మిక సేవలు కూడా అన్నీ ఇన్నీ కావు. ఎన్ని దేవాలయాల నిర్మాణాలు మరమ్మత్తులకు ఆయన సహకరించారో లెక్కలేదు.అంతగా ఆయన దైవ సేవలో కూడా పాలు పంచుకున్నారు. ఏ ఊరి నుంచి ఎవరు వచ్చి గుడి కడుతున్నామన్నా, శిధిలావస్థలో ఉన్నా దేవాలయానికి మరమ్మత్తుల చేయిస్తున్నామంటే చాలు వాళ్ళు ఎంత అడిగితే అంత ఇవ్వడమనేది ఒక్క వాసంశెట్టి సుభాష్ కే చెల్లింది. దైవ సేవతో పాటు ఆయన చేసిన వైద్య సేవలు అనేకం ఉన్నాయి. లెక్కలేనన్ని హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశారు. ఎంతోమందికి వ్యక్తిగతంగా వైద్య సాయం అందించారు. అలా ఆయనతో సాయం పొందినవారు ఎంతో మంది ఉన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుగా ప్రజలకు గుర్తు వచ్చేది వాసంశెట్టి సుభాషే! అంతలా ప్రజలకు చేరువయ్యారు. ప్రజలకు సేవ చేస్తున్నారు. వారికి సేవ చేయడంలోనే సుభాష్ తరిస్తున్నారు. సేవతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు నడుం బిగించారు. గత ఇరవై నెలల వ్యవధిలో తన రామ చంద్రపురం నియోజకవర్గంలో 38 జాబ్ మేళాలు నిర్వహించి వందలాది మంది నిరుద్యోగులకు ఉపాధి దారి చూపించిన ఆదర్శ నాయకుడు వాసంశెట్టి సుభాష్.

**ఒకే ఒక్కడు ......!**

సవాళ్ళను స్వీకరించే వ్యక్తిత్వం, సంప్రదాయాన్ని గౌరవించే మనస్తత్వం..దాపరి కాల్లేని ముక్కుసూటితనం..రాజకీయపరంగా అనునిత్యం అప్రమత్తంగా ఉంటూనే విరోధుల కదలికలపై ఓ లుక్కేయడంలో ఆయన దిట్ట. పరిస్థితులకు అనుగుణంగా పక్కా ప్రణాళికలతో ముందడుగు వేయడంలో పెట్టింది పేరు. విపక్షాల వ్యూహాలను గమనిస్తూ వారిని మాటల తూటాలతో చీల్చి చెండాడటంలో నేర్పరి. ఇచ్చిన మాటకు కట్టుబడే నైజం ఆయనది. సమస్య ఏదైనా హామీ ఇస్తే దానిని నెరవేర్చే వరకు నిద్రపోరు. సమస్య ఏదైనా కాదు.. కూడదని చెప్పకుండా చేద్దామంటూ జనానికి భరోసా ఇస్తూ సాగడం ఆయన నైజం. తన సామాజిక వర్గమైన శెట్టి బలిజ కులస్తులకు ఆయనే పెద్ద దిక్కు. కాదు కాదు ఆయనే వారికి బ్యాక్ బోను. అంతేకాదు రాష్ట్రంలోని శ్రామికులకు పెద్దన్న. వాసంశెట్టి సుభాష్ అంటే ఒక ఫైర్ బ్రాండ్ .నిరంతరం ప్రజాసేవలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవలు అందించడంలో ఆయనకు ఆయనే సాటలేరవ్వరు ఆయనకు పోటీ. తన వద్దకు వచ్చిన వారిని, అయన వెళ్ళిన దగ్గర ప్రజలను అన్న, తమ్ముడు, అక్క, చెల్లెమ్మా అని వరుసలు కలుపుకొని కుటుంబ సభ్యుడిగా మెలిగి అన్యోన్యంగా కష్ట సుఖాలు తెలుసుకుని ఒక మంత్రిగా కాకుండా సాధారణ వ్యక్తిగా ప్రజలతో మమేకమయ్యే గొప్ప మనస్సున్న వ్యక్తి వాసంశెట్టి సుభాష్. నాయకులకు, కార్యకర్తలకు వాసంశెట్టి సుభాష్ పేరు వింటే ఒక ధైర్యం.. కొండంత అండ. కోనసీమ అంబేద్కర్ జిల్లాలోని ప్రజలకు, నాయకులు, కార్యకర్తలకు 24×7 అందుబాటులో ఉంటూ ఏ సమయంలో ఫోను చేసినా, నేరుగా వచ్చినా గాని ఎంతటి ముఖ్యమైన పనిలో ఉన్నప్పటికీ వారి సమస్యలను విని వెంటనే పరిష్కరించడం ఆయన నైజం అంతేకాదు వారి కళ్ళలో సంతోషం చూసిన తర్వాతనే వారిని పంపిస్తారే తప్ప ఎట్టి పరిస్థితుల్లోను ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ఉన్న రోజు ఆయన డిక్షనరీలో లేదు. వేలాది మందిలో ఉన్నా నాయకులను, కార్యకర్తలను, తన అభిమానులను గుర్తించి పేరు పెట్టి పిలిచి భుజంపై చేయి వేసి పలకరించే మనస్సున్న మారాజు వాసంశెట్టి సుభాష్. అధికారంలోకి రాక ముందే ప్రజల పక్షాన ఎప్పుడూ నిలుస్తూ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తించిన విజనరీ నాయకుడిగా సుభాష్‌కు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. విద్యార్థి నాయకుడి నుండి మంత్రిగా రెండు దశాబ్ధాల రాజకీయ ప్రస్థానం ఒక చరిత్రే. నేడు గ్రామ పంచాయితీ సర్పంచ్ గానో, వార్డు మెంబర్ గానో గెలిస్తే చాలు ఇక వారిని పట్టుకోలేం.తమంత గొప్పవారు లేరనుకుంటారు. ఇంకొంచెం పెద్ద పదవి వస్తే కోట్లు వెనకేసుకుంటారు. కిందా, మీద చూడరు. న్యాయం, అన్యాయం ఏది లెక్క చేయరు. అయితే రాజకీయం అంటే ప్రజలకు సేవ చేయడం అని నమ్మిన కొద్ది మందిలో వాసంశెట్టి సుభాష్ ఒకరు. తెలుగుదేశం పార్టీలో చేరినప్పుడు ఎలా ఉన్నారో మంత్రి అయిన తర్వాత కూడా అలాగే ఉన్నారు. ఆయన రూపు,వ్యవహార శైలి, సాధారణ జీవితం అప్పుడు ఎలా ఉన్నాయో, ఇప్పుడు అలాగే ఉన్నాయి. ఒకే విధమైన జీవనశైలిని గడుపుతూ అసలు సిసలు నిఖార్సైన ప్రజాసేవకుడిగా నిలిచారనడంలో అతిశయోక్తిలేదు.

**అమితమైన దాతృత్వం...!**

అన్నా! కష్టాల్లో ఉన్నానని ఎవరైనా అంటే చాలు సంకోచం, అహంకారంలేకుండా దానం చేసే గుణం వాసంశెట్టి సుభాష్ సొంతం. ఆయన చేతికి ఎముకలేదు.ఆయన చేసే సహాయం అడ్డూ అదుపులేని ప్రవాహంలాంటిది. ఉదార స్వభావంతో అడిగినవారికి దానధర్మాలు చేయడం అయన నైజం. ఈ విషయంలో తన తండ్రి వాసంశెట్టి సత్యం అడుగుజాడల్లోనే సుభాష్ నడుస్తున్నారు. జన్మతా వాసంశెట్టి కుటుంబానికి సేవాగుణంలో విశిష్ట స్థానం ఉంది. సేవాగుణాన్ని తనతాత, తండ్రి, నాయనమ్మ నుంచి మంత్రి సుభాష్ వారసత్వంగా స్వీకరించారు. వారి బాటలోనే నడుస్తూ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తనదైన శైలిలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సామాజిక సేవే ఆయనను రాష్ట్ర మంత్రి స్థాయికి చేర్చింది. కష్టాల్లో ఉన్నాను అన్నా అని ఎవరైనా వస్తే నీకు నేనున్నానని భరోసా ఇవ్వడమేకాక ఆర్థికంగా చేయూతను అందించడం వాసంశెట్టి సుభాష్ ప్రత్యేకత. ప్రజలకు చేసిన నిస్వార్థ సేవలు ఆశీర్వచనాలై అమాత్యునిగా చంద్రబాబు మంత్రివర్గంలో స్థానం లభించిందనడంలో అతిశయోక్తి లేదు. అంతేకాదు యువమంత్రి నారా లోకేష్ టీమ్‌లో వాసంశెట్టి సుభాష్ కీలకంగా మారారు. కన్నీటి విలువ తెలిసిన కష్ట జీవి వాసంశెట్టి సుభాష్ జీ హ్యాట్సాఫ్ ...!


**అనంతాత్మకుల కొండబాబు,**
ప్రజాసంబంధాల అధికారి



Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan